తెలుగుకలం

TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

అనంతపురం | కర్నూలు | కడప | చిత్తూరు | ప్రకాశం | గుంటూరు | విజయవాడ | హైదరాబాద్

సంపుటి : 01 సంచిక : 73 ఎడిటర్. అచుకట్ల ఖాదర్ బాషా పేజీలు : 08 వెల రూ. 2 రూ/ శనివారం 17 - 10 - 2026

తెలంగాణ రాష్ట్రానికి
మరో దిగ్గజ కంపెనీ

- సీఎం రేవంత్‌తో హ్యుందాయ్ ప్రతినిధుల భేటీ
- సీఎం రేవంత్ రెడ్డితో సమావేశమైన హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ప్రతినిధులు
- జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్లతో ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదన
- ఈ కేంద్రం ద్వారా 4,275 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని వెల్లడి
- అనుమతులు వేగంగా జారీ చేయాలని అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్
- తెలంగాణలో కార్ల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలని హ్యుందాయ్‌కు ఆహ్వానం



హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రానికి మరో భారీ పెట్టుబడి రాబోతోంది. ప్రపంచ ప్రసిద్ధ ఆటోమొబైల్ దిగ్గజం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా, రాష్ట్రంలో భారీగా పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చింది. ఇందులో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో రూ. 8,528 కోట్ల వ్యయంతో అత్యాధునిక రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ (ఆర్ అండ్ డీ) కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా సుమారు 4,275 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. శుక్రవారం హ్యుందాయ్ మోటార్స్ ఇండియా ఇంజినీరింగ్ ఎండీ చాంగ్యో చో నేతృత్వంలోని ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సమావేశమైంది. ఈ భేటీ సందర్భంగా తమ పెట్టుబడి ప్రణాళికలను సీఎంకు వారు వివరించారు. జహీరాబాద్‌లో నెలకొల్పబోయే ఆర్ అండ్ డీ కేంద్రం స్వరూపం, దాని ద్వారా లభించే ఉపాధి కల్పన వివరాలను ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి తెలియజేశారు. హ్యుందాయ్ ప్రతిపాదనలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. ఆర్ అండ్ డీ కేంద్రం ఏర్పాటుకు అవసరమైన అనుమతులను వెంటనే జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఇదే క్రమంలో, తెలంగాణలో కార్ల తయారీ ప్లాంట్‌ను కూడా ఏర్పాటు - మిగతా 2 లో

ఖైరతాబాద్ ఉపఎన్నికలో బలమైన అభ్యర్థిని నిలబెడతాం



- తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత
- ఖైరతాబాద్ ఉపఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందన్న కవిత
- రేవంత్ పాలన పక్కన పెట్టేశారని విమర్శ
- రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉంటామని వెల్లడి

హైదరాబాద్ :

తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఖైరతాబాద్ అసెంబ్లీ ఉపఎన్నికపై స్పందించారు. ఖైరతాబాద్ ఉప ఎన్నికలో తమ పార్టీ కచ్చితంగా పోటీ చేస్తుందని, బలమైన అభ్యర్థిని నిలబెడతామని ఆమె ప్రకటించారు. దసరా రోజున ఒక ఎమ్మెల్సీ అభ్యర్థిని కూడా ప్రకటిస్తామని తెలిపారు.సీఎం రేవంత్ రెడ్డి పాలనను పక్కనపెట్టి - మిగతా 2 లో

డిండి ప్రాజెక్టు రద్దు చేయకపోతే ఉద్యమమే



- డీకే అరుణ హెచ్చరిక
- పాలమూరు నీటిని డిండికి తరలించి రైతులను మోసం చేస్తున్నారని డీకే అరుణ ఆరోపణ
- జిల్లాకు మేలు చేయనప్పుడు రేవంత్ రెడ్డికి సీఎం పదవి ఎందుకని ప్రశ్న
- పదేళ్లలో ఆర్డీఎస్‌కు కేసీఆర్ చేసిందేమీ లేదని విమర్శ

హైదరాబాద్ :

డిండి ఎత్తిపోతల పథకాన్ని వెంటనే రద్దు చేయాలని బీజేపీ ఎంపీ డీకే అరుణ డిమాండ్ చేశారు. - మిగతా 2 లో

డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలకు రూ.260 కోట్ల విరాళాలు!

- డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ భారీ విరాళాలు
- కోల్‌కతాకు చెందిన ట్రైగర్ అసోసియేట్స్ నుంచి రూ.260 కోట్లు
- ఏఐఏడీఎంకేకు రూ.135 కోట్లు, డీఎంకేకు రూ.125 కోట్లు
- లాటరీ కింగ్ శాంటియాగో మార్టిన్‌తో సంస్థకు సంబంధాలు



భారత్-అమెరికా
వాణిజ్య ఒప్పందం



- చర్చలు చివరి దశలో ఉన్నాయన్న నిర్మల!
- వీలైనంత త్వరగా ఒప్పందాన్ని ముగిస్తామన్న కేంద్రమంత్రి నిర్మల
- ఒప్పందం మొదటి దశ పూర్తయిందని, లీగల్ డ్రాఫ్ట్ సిద్ధమవుతోందని వెల్లడి
- ప్రపంచ అనిశ్చితుల మధ్య కూడా భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని స్పష్టం
- బ్యాంకాక్‌లో జరిగిన ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ సమావేశాల్లో వ్యాఖ్యలు

ఢిల్లీ :

భారత్-అమెరికా మధ్య ఎంతోకాలంగా పెండింగ్‌లో ఉన్న వాణిజ్య ఒప్పందం త్వరలోనే కార్యరూపం దాల్చనుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. అమెరికాతో జరుగుతున్న చర్చలు ప్రస్తుతం తుది దశకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. బ్యాంకాక్‌లో నిర్వహిస్తున్న ఐఎంఎఫ్-ప్రపంచ బ్యాంక్ వార్షిక సమావేశాల్లో భాగంగా ఆమె ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.ఈ ఒప్పందానికి సంబంధించిన మొదటి దశ ఇప్పటికే ఖరారైందని, ప్రస్తుతం దీనికి సంబంధించిన - మిగతా 2 లో



ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు

- ముందే హెచ్చరిస్తున్న నిపుణులు!
- ఇంటర్నెట్‌కు పొంచి ఉన్న 'ఏఐ వార్మ్' అనే కొత్త ప్రమాదం
- స్మార్ట్ టీవీ, ఫ్రిజ్ వంటి పరికరాలలో స్వయంగా వ్యాపించే సామర్థ్యం
- 2026 చివరి నాటికి చిన్న ఏఐ మోడళ్లు ఈ సామర్థ్యాన్ని పొందవచ్చని అంచనా

ఢిల్లీ :

టెక్నాలజీ ప్రపంచంలో సరికొత్త ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. 'ఏఐ వార్మ్' పేరుతో పిలుస్తున్న ఈ ముప్పు గురించి ప్రముఖ ఏఐ సంస్థ ఆంథ్రోపిక్ తన ఫ్రాంటియర్ రెడ్ - మిగతా 2 లో

దిల్లీ పోలీసుల అదుపులో అభిజీత్ దీప్కే



- అభిజీత్ దీప్కేను అదుపులోకి తీసుకున్న దిల్లీ పోలీసులు
- తిరంగా యాత్రకు బయలుదేరిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను దిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు
- 'తిరంగా యాత్ర'కు పిలుపునిచ్చిన కాక్రోచ్ జనతా పార్టీ అధినేత
- 'నాపై ఏం ఆరోపణలు మోపారు?' అంటూ పోలీసులతో వాగ్వాదం

ఢిల్లీ :

దేశ రాజధాని దిల్లీలో మరోసారి ఉద్రిక్తత నెలకొంది. కాక్రోచ్ జనతా పార్టీ తలపెట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కన్నాట్ ప్లేస్ వద్ద 'లెట్రో దో తిరంగా' పేరుతో ఆందోళన చేపట్టేందుకు పిలుపునిచ్చింది. ఝండేవాలన్‌లోని తన నివాసం నుంచి బయలుదేరిన సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ర్యాలీకి అనుమతి లేనందునే అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో - మిగతా 2 లో

రాయలసీమలో ఎన్నికల ఉద్రిక్తతలు



- స్థానిక ఎన్నికల నామినేషన్ల వేళ రాయలసీమలో ఘర్షణలు
- వైసీపీ నేతలు దౌర్జన్యాలకు పాల్పడ్డారంటూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి టీడీపీ ఫిర్యాదు
- పుంగనూరులో ఎంపీ మిథున్‌రెడ్డి దాడులకు పాల్పడ్డారని ఆరోపణ
- ఘటనలకు సంబంధించిన వీడియో ఆధారాలను ఈసీకి సమర్పించిన నేతలు
- అధికారులను భయపెడుతున్నారని పెద్దిరెడ్డి కుటుంబంపై ఫిర్యాదు

అమరావతి :

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రాయలసీమలో తీవ్ర - మిగతా 2 లో

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మకు పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్న సీఎం చంద్రబాబు దంపతులు
- ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారె సమర్పణ
- ముఖ్యమంత్రికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన అధికారులు
- దర్శనానంతరం పండితుల వేదాశీర్వచనం
- దసరా శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు



అమరావతి :

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి శుక్రవారం విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, సారెను వారు సమర్పించారు. ఇంద్రకీలాద్రికి చేరుకున్న ముఖ్యమంత్రి దంపతులకు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఆలయ కార్యనిర్వహణాధికారి పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో వారిని అమ్మవారి దర్శనానికి తీసుకువెళ్లారు. గర్భాలయంలో చంద్రబాబు దంపతులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి పట్టువస్త్రాలను, ఆయన అర్ధాంగి సారెను అమ్మవారికి సమర్పించారు.దర్శనం ముగిసిన అనంతరం, ఆలయ పండితులు ముఖ్యమంత్రి దంపతులకు వేదాశీర్వచనం అందజేశారు. అనంతరం వారికి అమ్మవారి తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. దసరా నవరాత్రుల సందర్భంగా ముఖ్యమంత్రి స్వయంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయతీగా వస్తోంది. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



పుంగనూరులో దాడుల వెనుక కుట్రకు నేనే ప్రత్యక్ష సాక్షిని

- బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్
- పుంగనూరు ఘటనల వెనుక పెద్దిరెడ్డి కుటుంబం కుట్ర ఉందన్న రామచంద్రయాదవ్
- స్థానిక ఎన్నికలు ముగిసే వరకు వారిని జైల్లో పెట్టాలని డిమాండ్
- నామినేషన్ల వేళ వైసీపీ, టీడీపీ శ్రేణుల మధ్య తీవ్ర ఘర్షణ
- పరిస్థితిని అదుపులోకి తెచ్చిన పోలీసులు, కొనసాగుతున్న ఉద్రిక్తత

అమరావతి :

చిత్తూరు జిల్లా పుంగనూరులో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా జరిగిన దాడుల వెనుక వైసీపీ నేత, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం కుట్ర ఉందని బీసీవై - మిగతా 2 లో

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శనివారం 17 - 10 - 2026

సంపాదకీయం

సౌదీ కష్టాలు



యెమెన్ హౌతీల దాడులకు జడిసి సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ బంకర్లలో దాక్కుంటున్నారనీ, ఎప్పటికప్పుడు నివాసభవనాలు మారుస్తు న్నారని విస్తృతంగా ప్రచారం జరుగుతున్న తరుణంలో, ఆయన మళ్ళీ తెరమీదకు వచ్చి, మంత్రివర్గ సమావేశాన్ని నిర్వహించి, హౌతీలకు హెచ్చరికలు చేశారు. సౌదీ అరేబియాపై వరుస దాడులు చేస్తున్న హౌతీలు తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోక తప్పదని ప్రకటిస్తూ, వారిమీద తాము చేస్తున్న పోరాటాన్ని భళా అని ప్రశంసించుకుంటూ, సౌదీ రాజ్యాన్ని భద్రంగా కాపాడుకుంటామని క్యాబినెట్ ప్రతిజ్ఞచేసింది. దశాబ్దకాలంగా ఎన్నడూ లేనిరీతిలో సౌదీ మీద హౌతీలు విరుచుకుప డుతున్నారు. సౌదీ విమానాశ్రయాలు, ఇంధన స్థావరాలు, నౌకామార్గాలు లక్ష్యంగా వారి దాడులు సాగుతున్నాయి. రియాద్ అంతర్జాతీయ విమానాశ్రయం మీద ఇటీవల జరిగిన దాడి సౌదీని వణికించింది, మిగతా ప్రపంచాన్ని నివ్వెరపరిచింది. ఈ దాడిలో పదిహేనుమంది మరణించారు, మూడువందలకు పైగా గాయపడ్డారు. ఈ భయానకదాడికి సంబంధించిన వీడియోలు టెలిజన్ చానెళ్ళలోనూ, సామాజిక మాధ్యమాల్లోనూ విస్తృతంగా ప్రచారమై హౌతీలకు ఇంత శక్తి ఎక్కడిదని ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాయి. ఈ ఘటన తరువాత నుంచి యువరాజు బయటప్రపంచానికి కనిపించకుండా పోవడంతో అంతర్జాతీయ మీడియాలో కథనాలకు లెక్కలేకపోతున్నది.హౌతీల దాడులు యువరాజును ఉక్కిరిబిక్కిరిచేస్తున్నాయి. కేవలం చమురు మీద ఆధారపడి ఎంతోకాలం నిలవడం ఈ ఈవీ యుగంలో కష్టం కనుక, పర్యాటకాన్ని పెంచుకోవాలని, పెట్టుబడులను ఆకర్షించాలని ఆయన అనేక కలలుకన్నాడు, ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు. కానీ, హౌతీ దాడులు సౌదీ భద్రతను సవాలు చేశాయి, పెట్టుబడుల విషయంలో నమ్మకాన్ని తగ్గించాయి. రియాద్ ఘటన జరిగిన మర్నాడు కూడా హౌతీలు సమీప ప్రాంతంలోనే మరో దాడి జరిపి తమ శక్తిని ప్రకటించుకున్నారు. ప్రపంచ సముద్ర వాణిజ్యంలో 12 శాతం జరిగే బాబ్ ఎల్ మాండెబ్ జలసంధిని తమ అధీనంలోకి తెచ్చుకోవడానికి సౌదీ మద్దతు ఉన్న యెమెన్ ప్రభుత్వ బలగాలు ప్రయత్నిస్తుండటంతో, ఎర్ర సముద్ర తీరంలో పోరాటం తీవ్రమైంది. దీనికి ప్రతిగా, ఇరాన్ మద్దతున్న హౌతీలు సౌదీ విమానాశ్రయాలు, చమురు కేంద్రాలపై దాడులు చేస్తున్నారు. హోర్ముజ్ జలసంధి మీదుగా చమురు నౌకల రాకపోకలు చాలా కష్టమైపోతూండటంతో ఇంధన ఎగుమతులకు ఎర్ర సముద్రమార్గం మరింత ముఖ్యమైపోయింది. బుధవారం హోర్ముజ్ సమీపంలో ఒక చమురు ట్యాంకర్‌ను ఇరాన్ ముంచివేయడం కూడా మధ్యంతర ఎన్నికల ముందు ట్రంప్‌మీద చమురు ఒత్తిడి పెంచడంలో భాగమే. ఖతార్, అరబ్ ఎమిరేట్స్ సమీప సముద్రజలాల్లోకి కూడా ఈ దాడులను విస్తరిస్తూ చమురు ధరలు తగ్గకుండా చూడటం ఇరాన్ లక్ష్యంగా కనిపిస్తోంది. మూడురోజుల క్రితం కేవలం ఒక్కరోజులోనే ఐదుట్యాంకర్లమీద ఇరాన్ దాడులు చేసింది.హౌతీలను చావుదెబ్బకొట్టాలన్న ప్రయత్నం అనాదిగా సాగుతూనే ఉంది. గాజా యుద్ధం జరుగుతున్నప్పుడు వారు ఇజ్రాయెల్‌కు పోతున్న నౌకలమీద దాడులు చేయడం, అమెరికా బ్రిటన్ కలసికట్టుగా ప్రతీకారం తీర్చుకోవడం తెలిసిందే. గత ఏడాది అమెరికా నిరంతర దాడులతో విరుచుకుపడి కూడా హౌతీలను అణచలేకపోయింది. యెమెన్‌లోని కీలకప్రాంతాలను స్వాధీనం చేసుకుంటూ మరింత బలపడుతున్న హౌతీలు గతనెల ఒక 'లోకల్ మేడ్' సర్ఫేస్ టు ఎయిర్ మిసైల్‌తో అమెరికా తయారీ ఎఫ్--15 యుద్ధవిమానాన్ని నేలకూల్చి, దాని నాలుగునిముషాల వీడియోతో తమ శక్తిని ప్రపంచానికి చాటిచెప్పారు. తాము ఎంతటి యుద్ధానికైనా సంసిద్ధంగా ఉన్నామన్న సందేశం ఆ చర్యలో ఉంది. సౌదీ--హౌతీ ఘర్షణ మక్కా మదీనా వరకూ చేరి, ఇప్పుడు ఏకంగా పౌర విమానాశ్రయాల వరకూ విస్తరించడం ఆందోళన కలిగించే పరిణామం. ఇరాన్ మద్దతు ఉన్నప్పటికీ, సర్వస్వతంత్రంగా వ్యవహరించే హౌతీలను దారికి తేవడం అంత సులభం కాదు. సౌదీపక్షాన హౌతీలమీద విరుచుకుపడటానికి ఇజ్రాయెల్ సిద్ధపడినప్పటికీ యువరాజు అంగీకరించకపోవడం సరైన నిర్ణయం. ఇరాన్ మధ్యవర్తిత్వంలో కేవలం చర్చలు, ఇచ్చిపుచ్చుకోవడాలతో మాత్రమే హౌతీలను కాస్తంత లొంగదీయడం సాధ్యం. 'రెడ్‌లైన్' దాటవద్దని హెచ్చరించడం వినా హౌతీలను నియంత్రించలేకపోతున్న సౌదీ యువరాజు ఎంబీఎస్‌కు ఈ పరిణామాలు ఒక పెద్ద సవాల్.

రాయలసీమలో ఎన్నికల ఉద్రిక్తతలు

మొదటిపేజీ తరువాయి - ఉద్రిక్తతలకు దారితీసింది. పలు ప్రాంతాల్లో వైసీపీ నేతలు, కార్యకర్తలు దాడులకు పాల్పడుతూ, ప్రతిపక్షాలను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ టీడీపీ రాష్ట్ర ఎన్నికల సంఘానికి (ఎస్ఈసీ) ఫిర్యాదు చేసింది.ఈ మేరకు టీడీపీ సీనియర్ నేతలు వర్ల రామయ్య, అశోక్‌బాబు తదితరులు శుక్రవారం ఎస్ఈసీ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల కమిషనర్‌ను కలిశారు. రాయలసీమలోని పుంగనూరు, రాయచోటి, ధర్మవరం, తిరుపతి నియోజకవర్గాల్లో వైసీపీ విధ్వంసం సృష్టించిందంటూ వారు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా అన్నమయ్య జిల్లా పుంగనూరులో వైసీపీ ఎంపీ మిథున్‌రెడ్డి స్వయంగా దాడులకు పాల్పడ్డారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు.పుంగనూరు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రం వద్ద ఎంపీ మిథున్‌రెడ్డి, ఆయన అనుచరులు టీడీపీ కార్యకర్తలు, ప్రజలపైకి కాన్వాయ్‌తో దూసుకెళ్లి భయానక వాతావరణం సృష్టించారని వర్ల రామయ్య ఆరోపించారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో దృశ్యాలను వారు ఎన్నికల సంఘానికి ఆధారాలుగా సమర్పించారు.పెద్దిరెడ్డి కుటుంబం అధికారులను భయభ్రాంతులకు గురి చేస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తోందని టీడీపీ నేతలు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. వైసీపీ నేతల దౌర్జన్యాలపై తక్షణమే విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని వారు ఎన్నికల సంఘాన్ని కోరారు. ఈ ఫిర్యాదుతో రాయలసీమలో స్థానిక ఎన్నికల రాజకీయాలు మరింత వేడెక్కాయి.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి - న్యాయపరమైన ముసాయిదా (లీగల్ డ్రాఫ్ట్) సిద్ధం చేస్తున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్ తనకు వివరించారని నిర్మల తెలిపారు. త్వరలోనే ఈ ఒప్పందంపై సంతకాలు జరుగుతాయని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ వాణిజ్యంతో పాటు, ఇరు దేశాల ద్వైపాక్షిక ఆర్థిక, వాణిజ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.ఈ సమావేశంలో భారత ఆర్థిక వ్యవస్థ పనితీరుపై కూడా మంత్రి ప్రసంగించారు. అంతర్జాతీయంగా అనేక అనిశ్చితులు నెలకొన్నప్పటికీ, భారత్ స్థిరమైన వృద్ధిని సాధిస్తోందని పేర్కొన్నారు. కొవిడ్ మహమ్మారి తదుపరి కాలంలో, గత నాలుగైదేళ్లుగా ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా భారత్ నిలిచిందని ఆమె గుర్తుచేశారు.ప్రభుత్వం అనుసరిస్తున్న సమ్మిళిత వృద్ధి విధానాలు, నైపుణ్యాభివృద్ధిలో పెట్టుబడులు, కఠినమైన ఆర్థిక క్రమశిక్షణ వంటి చర్యల వల్లే ఇది సాధ్యమైందని ఆమె వివరించారు. ప్రజాధనం వినియోగం పట్ల ప్రభుత్వానికి పూర్తి జవాబుదారీతనం ఉందని ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు.

తెలంగాణకు మరో దిగ్గజ కంపెనీ

మొదటిపేజీ తరువాయి - చేయాలని హ్యుందాయ్ ప్రతినిధులను ఆయన ఆహ్వానించారు. రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు అత్యంత అనుకూల వాతావరణం ఉందని, ప్రభుత్వ పరంగా అన్ని రకాల సహకారం అందిస్తామని ముఖ్యమంత్రి వారికి హామీ ఇచ్చారు.ఈ భారీ పెట్టుబడితో జహీరాబాద్ ప్రాంతం ఆటోమొబైల్ హబ్‌గా మరింత అభివృద్ధి చెందనుండంటంతో పాటు, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు గణనీయంగా మెరుగుపడతాయని ప్రభుత్వం భావిస్తోంది.

డిండి ప్రాజెక్టు రద్దు చేయకపోతే ఉద్యమమే

మొదటిపేజీ తరువాయి - పాలమూరు రైతులకు కేటాయించిన నీటిని డిండికి తరలించి, స్థానిక రైతుల ప్రయోజనాలకు నష్టం కలిగించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆమె తీవ్రంగా ఆరోపించారు. ఈ ప్రాజెక్టును రద్దు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని ఆమె హెచ్చరించారు. మహబూబ్‌నగర్‌లో పాలమూరు-రంగారెడ్డి పెండింగ్ ప్రాజెక్టులపై బీజేపీ ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో డీకే అరుణ మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.జిల్లా ప్రజలకు మేలు చేయని సీఎం కుర్చీ రేవంత్ రెడ్డికి ఎందుకు? అని ఆమె ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు డిజైన్‌లో మార్పులు చేయడం ద్వారా రైతులను మోసం చేస్తున్నారని విమర్శించారు. గతంలో పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్... ఆర్డీఎస్ కోసం చేసిందేమీ లేదని డీకే అరుణ దుయ్యబట్టారు. రైతులు, అసంపూర్తిగా ఉన్న నీటిపారుదల ప్రాజెక్టుల విషయంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి కొరవడిందని ఆరోపించారు. పాలమూరు జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులన్నింటినీ తక్షణమే పూర్తి చేయాలని ఆమె డిమాండ్ చేశారు. పాలమూరు రైతుల నీటి హక్కులను కాపాడేందుకు బీజేపీ ఎల్లప్పుడూ పోరాడుతుందని స్పష్టం చేశారు.

పుంగనూరులో దాడుల వెనుక కుట్రకు నేనే ప్రత్యక్ష సాక్షిని



మొదటిపేజీ తరువాయి - పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ దాడులకు పూర్తి బాధ్యత వారిదేనని, ఎంపీ మిథున్‌రెడ్డి కుట్రకు తానే ప్రత్యక్ష సాక్షినని ఆయన వ్యాఖ్యానించారు. దీక్షలో ఉన్న తాను రాత్రి పన్నెండు గంటల సమయంలో మేడపైకి వెళ్లగా, పక్కనే ఉన్న గెస్ట్ హౌస్ లో మిథున్ రెడ్డి తన అనుచరులు, గూండాలతో సమావేశమై ఈ దాడులకు వ్యూహరచన చేశారని ఆయన వెల్లడించారు. స్థానిక ఎన్నికలు ప్రశాంతంగా జరగాలంటే పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డిని తక్షణమే అరెస్ట్ చేసి, ఎన్నికలు ముగిసే వరకు జైల్లో పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుట్రపై సమగ్ర విచారణ జరిపి, పెద్దిరెడ్డి కుటుంబ సభ్యులందరినీ అరెస్ట్ చేయాలని కోరారు. చంద్రబాబుకు పెద్దిరెడ్డి కుటుంబంతో లోపాయికారీ ఒప్పందం ఉందని ఆరోపించారు.శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తొలిరోజే పుంగనూరు రణరంగంగా మారింది. నామినేషన్ దాఖలు చేసేందుకు వైసీపీ నేతలు, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి వచ్చారు. ఈ క్రమంలో వైసీపీ, టీడీపీ వర్గాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ఇంతలో, ఎంపీ మిథున్‌రెడ్డికి సంబంధించిన వాహనాలు టీడీపీ కార్యకర్తలపైకి దూసుకెళ్లాయని, వైసీపీ శ్రేణులు టీడీపీ కార్యకర్తలపై దాడికి దిగాయని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దాంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఘటనా స్థలానికి చేరుకున్న చిత్తూరు ఎస్పీ ధీరజ్ కొనుబిల్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. ఇరువర్గాలను చెదరగొట్టేందుకు పోలీసులు స్వల్పంగా లాఠీఛార్జ్ చేశారు. అనంతరం టీడీపీ, వైసీపీ నేతలను అక్కడి నుంచి పంపించివేసి, నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నారు. అయితే, టీడీపీ కార్యకర్తల నిరసనల మధ్య ఎంపీ మిథున్‌రెడ్డి చాలాసేపు నామినేషన్ల కార్యాలయంలోనే ఉండిపోవాల్సి వచ్చింది. పోలీసులు ఆయనను అక్కడి నుంచి బయటకు తీసుకెళ్లేందుకు ప్రయత్నించగా, బయట టీడీపీ శ్రేణులు ఆందోళన కొనసాగించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఇదే తరహాలో తిరుపతిలోని నామినేషన్ కేంద్రం వద్ద కూడా ఘర్షణలు చెలరేగినట్లు సమాచారం. మొత్తంగా, నామినేషన్ల తొలిరోజే జరిగిన ఈ హింసాత్మక ఘటనలతో నియోజకవర్గంలో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది.

దిల్లీ పోలీసుల అదుపులో అభిజీత్ దీప్కే

మొదటిపేజీ తరువాయి - కన్నాట్‌ప్లేస్‌లో భారీగా పోలీసుల బలగాలు మోహరించాయి.అంతకుముందు తిరంగా ర్యాలీ నేపథ్యంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కేకు దిల్లీ పోలీసులు ముందస్తు నోటీసులు జారీ చేశారు. 20మంది పోలీసులు దిల్లీలోని దీప్కే నివాసానికి వెళ్లి కనాట్ ప్లేస్‌లో ఆందోళన నిర్వహించకూడదని ఆంక్షలతో కూడిన నోటీసులిచ్చారు. ఈ ర్యాలీకి ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేసిన పోలీసులు, శాంతిభద్రతల పరిరక్షణ కోసం బీఎన్?ఎస్ఎస్ సెక్షన్ 163 ప్రకారం ఆంక్షలు అమలులో ఉన్నాయని దీప్కేకు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా దిల్లీ పరిధిలో 6 వేల మందికి పైగా పోలీసులు, 220 కంపెనీల సీఏపీఎఫ్ బలగాలను రంగంలోకి దించారు.సీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం 5 గంటలకు దిల్లీ కనాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ వద్ద 'లహరా దో తిరంగా' పేరిట ర్యాలీకి అభిజీత్ దీప్కే పిలుపునిచ్చారు. కానీ ఈ ర్యాలీ అనుమతి లేదని చెప్పిన పోలీసులు, జాతీయ జెండాను ఎగురవేసేందుకు ప్రత్యామ్నాయ ప్రదేశాన్ని కేటాయిస్తామని ప్రతిపాదించారు. దీంతోపాటు పరిపాలనాపరమైన కారణాలతో సెంట్రల్ పార్క్‌ను శుక్ర, శనివారం మూసివేస్తున్నట్లు దిల్లీ మున్సిపల్ కౌన్సిల్ ప్రకటించింది.ఈ నిరసనల నేపథ్యంలో శుక్రవారం దిల్లీలో మధ్యాహ్నం 3:00 గంటల నుంచి ట్రాఫిక్ మళ్లింపులు ఉంటాయని దిల్లీ పోలీసులు ప్రకటించారు. "2026 అక్టోబర్ 16న దిల్లీలోని కన్నాట్ ప్లేస్, సెంట్రల్ పార్క్ వద్ద జరగనున్న సమావేశం దృష్ట్యా ఈ పరిసర ప్రాంతాల్లోని ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయి. ప్రయాణికులు ఇది గమనించి అందుకు తగ్గట్లుగా ప్లాన్ చేసుకోవాలని సూచిస్తున్నాం. వీలైనంత వరకు ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలని, ట్రాఫిక్ సిబ్బంది సూచనలను పాటించాలని కోరుతున్నా" అని దిల్లీ ట్రాఫిక్ పోలీసులు ఎక్స్‌లో పేర్కొన్నారు.

ప్రపంచానికి 'ఏఐ వార్మ్'ల ముప్పు

మొదటిపేజీ తరువాయి - టీమ్ పరిశోధనలో హెచ్చరించింది. డేటా సెంటర్లతో సంబంధం లేకుండా, ఇంటర్నెట్‌కు కనెక్ట్ అయిన సాధారణ గృహోపకరణాలలోకి చొరబడి, తమంతట తాముగా వ్యాపించగల సామర్థ్యం చిన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) మోడళ్లకు త్వరలోనే రావచ్చని ఈ నివేదిక స్పష్టం చేసింది. ఇది ఇంటర్నెట్ భద్రతకు పెను సవాలుగా మారే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది.సాధారణంగా కంప్యూటర్ వైరస్‌లు కోడ్ రూపంలో ఒక పరికరం నుంచి మరొకదానికి వ్యాపిస్తాయి. కానీ, ఏఐ వార్మ్‌లు దీనికి భిన్నం. వీటిని 'వెయిట్-బేస్డ్ రెప్లికేటర్లు' అని పిలుస్తున్నారు. అంటే, ఇవి కేవలం కోడ్‌ను కాకుండా, తమ ఏఐ మోడల్ బరువు మొత్తాన్ని మోసుకెళతాయి. స్మార్ట్ టీవీలు, రిఫ్రిజిరేటర్లు, సెక్యూరిటీ కెమెరాలు, చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సుల వంటి ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐఓటీ) పరికరాలను లక్ష్యంగా చేసుకుని, వాటి హార్డ్‌వేర్‌పై తమను తాము ఇన్‌స్టాల్ చేసుకుంటాయి. అక్కడి నుంచి నెట్‌వర్క్‌లోని ఇతర పరికరాలకు వ్యాపిస్తాయి. వీటికి సెంట్రల్ కమాండ్ వ్యవస్థ ఉండదు కాబట్టి, ఒక్కసారి వ్యాపించడం మొదలుపెడితే వీటిని అరికట్టడం చాలా కష్టమని నిపుణులు విశ్లేషిస్తున్నారు.ఈ ముప్పుపై ఆంథ్రోపిక్ రెడ్ టీమ్ బృందం పలు ప్రయోగాలు నిర్వహించింది. గూగుల్‌కు చెందిన 'జెమ్మా 4' (26దీ పారామీటర్ల) మోడల్‌ను చౌకైన ఆండ్రాయిడ్ టీవీ బాక్సులపై విజయవంతంగా నడిపారు. అయితే, దాని వేగం చాలా నెమ్మదిగా (సెకనుకు 0.39 టోకెన్లు) ఉన్నట్లు గుర్తించారు. 30 బిలియన్ల కంటే తక్కువ పారామీటర్లు ఉన్న చిన్న ఏఐ మోడళ్లు ఇప్పటికే లక్ష్యాలను గుర్తించడం, యాక్సెస్ పొందడం, తమను తాము ఇన్‌స్టాల్ చేసుకోవడం వంటి పనులను విడివిడిగా చేయగలవని తేలింది. అయితే, ఈ ప్రక్రియలన్నింటినీ ఒకేసారి తప్పుల్లేకుండా పూర్తిచేసే సామర్థ్యం ప్రస్తుతానికి వాటికి లేదు. కానీ, ఏఐ మోడళ్ల అభివృద్ధి వేగాన్ని బట్టి చూస్తే, 2026 చివరి నాటికి ఈ సామర్థ్యాన్ని అవి అందుకోవచ్చని ఆంథ్రోపిక్ అంచనా వేస్తోంది.ప్రస్తుతానికి ఇలాంటి 'ఏఐ వార్మ్'లు వాస్తవ ప్రపంచంలో ఇంకా ఆవిర్భవించలేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. పరిశోధనలో భాగంగా జరిపిన ప్రయోగాలు కూడా సులభతరం చేసిన నియంత్రిత వాతావరణంలో జరిగాయి. నిజ జీవితంలో వాటి వ్యాప్తి ఇంకా కష్టతరంగా ఉండొచ్చు. అయితే, ఈ పరిశోధనను ఒక ముందస్తు హెచ్చరికగా భావించాలని ఆంథ్రోపిక్ సూచించింది. భవిష్యత్తులో ఈ ముప్పును ఎదుర్కోవడానికి వినియోగదారులు, ఐఓటీ పరికరాల తయారీదారులు భద్రతా ప్రమాణాలను కఠినతరం చేయాలని పిలుపునిచ్చింది. డిఫాల్ట్ సెట్టింగ్స్‌ను మెరుగుపరచడం, అనవసరమైన పోర్ట్‌లను మూసివేయడం వంటి చర్యలు తీసుకోవాలని సిఫార్సు చేసింది.

డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలకు రూ.260 కోట్ల విరాళాలు!

మొదటిపేజీ తరువాయి - తమిళనాడు రాజకీయాల్లో బద్ధ విరోధులైన డీఎంకే, ఏఐఏడీఎంకేలకు ఒకే సంస్థ నుంచి భారీగా నిధులు అందిన విషయం వెలుగులోకి వచ్చింది. కోల్‌కతా కేంద్రంగా పనిచేసే టైగర్ అసోసియేట్స్ అనే లాటరీ సంస్థ, 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఈ రెండు పార్టీలకు కలిపి ఏకంగా రూ. 260 కోట్ల విరాళాలు అందించింది. ఎన్నికల సంఘానికి సమర్పించిన నివేదికల ద్వారా ఈ కీలక సమాచారం బయటపడింది.టైగర్ అసోసియేట్స్ సంస్థ, ఏఐఏడీఎంకేకు ఆరు లావాదేవీల ద్వారా రూ. 135 కోట్లు, డీఎంకేకు 14 లావాదేవీల ద్వారా రూ. 125 కోట్లు విరాళంగా ఇచ్చింది. ఇది ఆ ఏడాది ఆయా పార్టీలకు అందిన మొత్తం విరాళాల్లో చాలా పెద్ద మొత్తం. ఏఐఏడీఎంకేకు వచ్చిన మొత్తం విరాళాలు రూ. 161.36 కోట్లు కాగా, అందులో దాదాపు 81 శాతం వాటా టైగర్ అసోసియేట్స్ నుంచే రావడం గమనార్హం. అదేవిధంగా, డీఎంకేకు అందిన రూ. 191.19 కోట్ల విరాళాల్లో 65 శాతానికి పైగా ఇదే సంస్థ నుంచి సమకూరింది.అంతకుముందు ఏడాదితో పోలిస్తే ఈ సంస్థ ఇచ్చిన విరాళాలు రెట్టింపు కంటే ఎక్కువగా ఉన్నాయి. 2024-25లో ఈ రెండు పార్టీలకు కలిపి రూ. 110 కోట్లు ఇచ్చిన టైగర్ అసోసియేట్స్, గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో మొత్తం రూ.370 కోట్లు అందించింది.ఈ సంస్థకు ప్రముఖ లాటరీ వ్యాపారి శాంటియాగో మార్టిన్‌తో సంబంధాలు ఉన్నాయి. టైగర్ అసోసియేట్స్ భాగస్వామిగా ఉన్న సుబ్బయ్యన్ నాగరాజన్, మార్టిన్‌కు చిరకాల సహచరుడు. కార్పొరేట్ రికార్డుల ప్రకారం, వీరిద్దరూ మరో సంస్థలో కూడా భాగస్వాములుగా ఉన్నారు. గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసిన ఎలక్టోరల్ బాండ్ల పథకంలో అతిపెద్ద కొనుగోలుదారుగా మార్టిన్‌కు చెందిన ఫ్యూచర్ గేమింగ్ అండ్ హోటల్ సర్వీసెస్ నిలిచింది. ఆ సంస్థ డీఎంకేకు బాండ్ల రూపంలో రూ. 509 కోట్లు ఇచ్చింది. అయితే, ఫ్యూచర్ గేమింగ్, టైగర్ అసోసియేట్స్ వేర్వేరు సంస్థలని, టైగర్ అసోసియేట్స్ ఇచ్చిన విరాళాలకు మార్టిన్ వ్యక్తిగతంగా నిధులు సమకూర్చారా అనే దానికి ప్రత్యక్ష ఆధారాలు లేవని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.టైగర్ అసోసియేట్స్‌తో పాటు పలు ఎలక్టోరల్ ట్రస్టులు కూడా ఈ పార్టీలకు భారీగా నిధులు సమకూర్చాయి. ట్రయ్ ఆఫ్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.15 కోట్లు, ఏఐఏడీఎంకేకు రూ.5 కోట్లు ఇవ్వగా, జైభారత్ ఎలక్టోరల్ ట్రస్ట్ వరుసగా రూ.4 కోట్లు, రూ.3 కోట్లు అందించింది. ప్రుడెంట్ ఎలక్టోరల్ ట్రస్ట్ డీఎంకేకు రూ.25 కోట్ల విరాళంగా ఇచ్చింది. ఈ మూడు ట్రస్టులు, టైగర్ అసోసియేట్స్ కలిపి అందించిన విరాళాలు రూ.312 కోట్లు. అంటే, ఈ రెండు పార్టీల మొత్తం విరాళాల్లో ఇది సుమారు 88.5 శాతం. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు కొన్ని నెలల ముందు, ముఖ్యంగా 2026 ఫిబ్రవరి, మార్చిలో ఈ భారీ విరాళాల బదిలీ జరగడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. కీలక ఎన్నికల ముందు తమిళనాడులోని ప్రధాన ద్రవిడ పార్టీల రాజకీయ నిధులు కేవలం కొద్దిమంది వనరులపైనే కేంద్రీకృతమై ఉన్నాయనడానికి ఈ నివేదికలు అద్దం పడుతున్నాయి.

ఖైరతాబాద్ ఉపఎన్నికలోబలమైన అభ్యర్థిని నిలబెడతాం

మొదటిపేజీ తరువాయి - రాజకీయాలపైనే దృష్టి సారిస్తున్నారని కవిత ఆరోపించారు. రాష్ట్రంలో రైతులు కరవుతో అల్లాడుతుంటే, ముఖ్యమంత్రి మాత్రం గోవా, ఢిల్లీ పర్యటనల్లో బిజీగా ఉన్నారని విమర్శించారు.ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు రాబోయే ఏడెనిమిది నెలల పాటు ప్రజల్లోనే ఉండి క్షేత్రస్థాయిలో పోరాడతామని కవిత స్పష్టం చేశారు. నవంబర్ చివరి వరకు రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌ను నిరంతరాయంగా అందించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డ బ్యారేజీ పనులను వెంటనే పునరుద్ధరించి పూర్తి చేయాలని కోరారు. పారదర్శకత కోసం ఇకపై అన్ని ఎన్నికలను ఈవీఎంలకు బదులుగా బ్యాలెట్ పేపర్లతోనే నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్లోబల్ సమ్మిట్‌పై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయకపోతే అడ్డుకుంటామని హెచ్చరించారు.

పుంగనూరు ఘర్షణలపై ఎస్పీ ధీరజ్ ప్రెస్ మీట్

పుంగనూరు నామినేషన్ల ప్రక్రియలో తీవ్ర ఉద్రిక్తత

వైసీపీ వర్సెస్ టీడీపీ

గేట్లు, బారికేడ్లను ఢీకొట్టి లోపలికి ప్రవేశించిన వాహనాలు

అతివేగంగా వచ్చిన వాహనం ఢీకొని పలువురికి గాయాలు

చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలన్న అన్నమయ్య జిల్లా ఎస్పీ



పుంగనూరులో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య ప్రారంభమైంది. వైసీపీ ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తన అనుచరులతో కలిసి నామినేషన్ కేంద్రానికి రావడం ఘర్షణకు దారితీయడం తెలిసిందే. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించి వైసీపీ శ్రేణులు వ్యవహరించాయని, ఈ క్రమంలో జరిగిన ఘర్షణలో పలువురు గాయపడ్డారని అన్నమయ్య జిల్లా ఎస్పీ ధీరజ్ తెలిపారు. దీనిపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. జరిగిన ఘటనను వివరించారు."పుంగనూరు మున్సిపాలిటీలో జరుగుతున్న ఎన్నికల ప్రక్రియలో ఈరోజు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. ఈ క్రమంలో వైసీపీకి చెందిన ఎంపీ మిథున్ రెడ్డి, ఆయన అనుచరులు, అభ్యర్థులు సుమారు 100 మంది తమ నివాసం నుంచి ఆరు వాహనాల్లో నామినేషన్ కేంద్రానికి బయలుదేరారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం, నామినేషన్ కేంద్రానికి 100 మీటర్ల పరిధిలోకి అభ్యర్థి, మరో ఇద్దరు మాత్రమే రావాలి. కానీ, దాన్ని ఉల్లంఘించి, వాహనాలతో అతివేగంగా అక్కడ ఉన్న స్టాపర్లను, గేటును ఢీకొట్టుకుని లోపలికి వచ్చారు.దీన్ని అక్కడ ఉన్న టీడీపీ అభ్యర్థులు, కార్యకర్తలు తీవ్రంగా వ్యతిరేకించడంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ జరిగింది. వెంటనే మా పోలీస్ సిబ్బంది జోక్యం చేసుకుని ఇరు వర్గాలను చెదరగొట్టారు. అదే సమయంలో, ఒక వాహనం నామినేషన్ కేంద్రంలోకి అతివేగంగా, అజాగ్రత్తగా దూసుకువచ్చి అక్కడి జనం మీదకు వెళ్ళింది. ఈ

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక
శనివారం 17 - 10 - 2026

ధర్మవరం మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా
కాచర్ల అంజినేయులు నామినేషన్ దాఖలు



ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల సమీకరణాలు మరింత వేడెక్కాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చైర్‌పర్సన్ అభ్యర్థిగా ప్రతిపాదించబడిన కాచర్ల అంజినేయులు శుక్రవారం తమ నామినేషన్ పత్రాన్ని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కి అధికారికంగా సమర్పించారు. పట్టణాభివృద్ధే ధ్యేయంగా, వైఎస్సార్‌సీపీ అధినాయకత్వం ఆదేశాల మేరకు మరియు స్థానిక ప్రజల మద్దతుతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ నామినేషన్ ప్రక్రియ సందర్భంగా ధర్మవరం పట్టణంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు భారీ స్థాయిలో పాల్గొని సందడి చేశాయి. ముఖ్య నాయకులు, స్థానిక కార్యకర్తలు మరియు పెద్ద ఎత్తున తరలివచ్చిన మద్దతుదారుల సమక్షంలో కాచర్ల అంజినేయులు ఎన్నికల అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అనంతరం నామినేషన్ పత్రాలను దాఖలు చేసి, ఎన్నికల్లో పార్టీ విజయం కోసం పట్టుదలతో పనిచేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ?ఈ సందర్భంగా కాచర్ల అంజినేయులు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల సమగ్ర అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలతో పాటు స్థానిక చేనేత రంగానికి, ప్రజల సమస్యలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పరిపాలన అందిస్తామని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా అవకాశం కల్పించిన వైఎస్సార్‌సీపీ అధినాయకత్వానికి, తనకు నిరంతరం సహకరిస్తున్న ధర్మవరం నియోజకవర్గ ప్రజలకు మరియు కార్యకర్తలకు ఈ సందర్భంగా ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో జరిగిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలే ఈ ఎన్నికల్లో తమను అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కౌన్సిలర్ అభ్యర్థులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొని అంజినేయులు కి శుభాకాంక్షలు తెలిపారు.

సమృద్ధిగా వర్షాలు కురవాలని
గిద్దలూరు ఈద్గా వద్ద ముస్లిం సోదరుల ప్రత్యేక ప్రార్థనలు



గిద్దలూరు(తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : ప్రాంతంలో నీటి ఎద్దడి తొలగి, సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని ఆకాంక్షిస్తూ మార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో ముస్లిం సోదరులు శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్-ఎ-ఇస్తిస్ఖా) నిర్వహించారు. ?శుక్రవారం మధ్యాహ్నం పట్టణ పరిధిలోని 8 మస్జిద్‌లలో జుమా ప్రార్థనలు ముగించుకున్న అనంతరం, ముస్లిం సోదరులందరూ ఏకమై కొంగలవీడు రోడ్డులో ఉన్న ఈద్గా మైదానానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా దాదాపు 350 మందికి పైగా భక్తులు ఒక్కటై ఈద్గా వద్ద ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ?సకాలంలో వర్షాలు కురిసి తీవ్రమైన ఎండలు, కరువు పరిస్థితుల నుంచి ఉపశమనం లభించాలని, రైతాంగం సంతోషంగా ఉండేలా కరుణించాలని అల్లాహ్‌ను నిష్ఠతో వేడుకున్నారు. వర్షాల కోసం నిర్వహించిన ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు మత పెద్దలు, మసీదు కమిటీ ప్రతినిధులు, ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

గుంతకల్లు మున్సిపల్ ఎన్నికల్లో రాజకీయ సందడి

వివిధ పార్టీల నుంచి నామినేషన్లు.. చైర్మన్ అభ్యర్థిగా యశోద ప్రియ



గుంతకల్లు (తెలుగు కలం) అక్టోబర్ 16 : గుంతకల్లు మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో రాజకీయ కార్యకలాపాలు ఊపందుకుంటున్నాయి. వివిధ పార్టీలకు చెందిన అభ్యర్థులు తమ తమ వార్డుల నుంచి పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ, సీపీఐలకు చెందిన అభ్యర్థులు ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములయ్యారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున 9వ వార్డు నుంచి బోయ అరుణ, 13వ వార్డు నుంచి సాయిపోగు రంగమ్మ, 27వ వార్డు నుంచి రిజ్వాన్ పర్వీన్, 28వ వార్డు నుంచి షేక్ జమీల బి, 44వ వార్డు నుంచి ఇబ్రహీం భాష నామినేషన్ పత్రాలను సమర్పించారు.తెలుగుదేశం పార్టీ తరఫున 10వ వార్డు నుంచి బి. ఉమాదేవి, 14వ వార్డు నుంచి రామాంజినమ్మ, 27వ వార్డు నుంచి షకీలా బేగం, 30వ వార్డు నుంచి హనుమంతు, ఎర్రిస్వామి, 31వ వార్డు నుంచి నందీశ్వర్ నామినేషన్లు దాఖలు చేశారు. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థిగా యశోద ప్రియ పేరును ప్రకటించినట్లు సమాచారం.ఇక సీపీఐ తరఫున 2వ వార్డు నుంచి కే. రమాదేవి, 8వ వార్డు నుంచి కే. మురళీకృష్ణ నామినేషన్లు సమర్పించారు.వివిధ పార్టీల నుంచి అభ్యర్థులు బరిలోకి దిగుతుండటంతో మున్సిపల్ ఎన్నికలపై పట్టణంలో ఆసక్తి నెలకొంది. వార్డులవారీగా పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థులు ప్రజల మద్దతు పొందేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. నామినేషన్ల ప్రక్రియ అనంతరం ఎన్నికల పోటీపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

తాడిపత్రిలో ప్రశాంతంగా ముగిసిన నామినేషన్ల తొలి రోజు ప్రక్రియ

వైసీపీ చైర్మన్ బరిలో ఫయాజ్ బాషా, వార్డుల్లో టీడీపీ హవా





తాడిపత్రి (తెలుగు కలం) అక్టోబర్ 16 : తాడిపత్రి పురపాలక సంఘ ఎన్నికల నామినేషన్ల ఘట్టం ఎలాంటి ఘర్షణలకు ఆస్కారం లేకుండా ప్రశాంత వాతావరణంలో ప్రారంభమైంది. అక్టోబర్ 16, శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ల కేంద్రంలో తొలి రోజు మొత్తం 22 నామినేషన్లు నమోదయ్యాయి. అత్యంత ఉత్కంఠ రేపుతున్న తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ పదవికి వైసీపీ తరపున ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఫయాజ్ బాషా తొలి రోజే నామినేషన్ దాఖలు చేశారు. తన మద్దతుదారులతో కలసి విచ్చేసిన ఆయన, రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. చైర్మన్ రేసులో తొలి రోజు నమోదైన ఏకైక నామినేషన్ ఇదే కావడం విశేషం. మరోవైపు వార్డు కౌన్సిలర్ స్థానాల్లో తొలి రోజే టీడీపీ ఆధిపత్యాన్ని కనబరిచింది. టీడీపీ అభ్యర్థులు 14 వార్డుల్లో నామినేషన్లు వేయగా, వైసీపీ నుంచి 7 మంది తమ పత్రాలను దాఖలు చేశారు. ప్రారంభ రోజు కావడంతో పలువురి పత్రాలు పరిశీలన దశలో ఉన్నాయని, రానున్న రెండు రోజుల్లో మరింత మంది అభ్యర్థులు నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రక్రియ అంతా తీవ్ర ఉద్రిక్తతలకు తావులేకుండా “నో టెన్షన్” వాతావరణంలో ముగిసింది. డీఎస్పీ చంద్రశేఖర్ పర్యవేక్షణలో మున్సిపల్ ఆఫీస్ పరిసరాల్లో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడంతో అభ్యర్థులందరూ క్రమశిక్షణతో క్యూ పద్ధతిలో వచ్చి నామినేషన్లు సమర్పించారు. రేపు, ఎల్లుండి నామినేషన్లకు చివరి రోజులు కావడం వల్ల భారీగా నామినేషన్లు దాఖలయ్యే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు.

రాజకీయ ప్రకటనలపై ప్రత్యేక నిఘా పెయిడ్ న్యూస్‌పై కఠిన పర్యవేక్షణ

నంద్యాల (తెలుగు కలం) అక్టోబర్ 16 : నంద్యాల జిల్లాలో పట్టణ, గ్రామీణ స్థానిక సంస్థలకు నిర్వహించనున్న రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ ప్రకటనలపై పటిష్ట పర్యవేక్షణ చేపట్టేందుకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ)ని ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి. రాజకుమారి తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో రాజకీయ ప్రకటనలు, వార్తా కథనాల రూపంలో ప్రచురితమయ్యే ప్రకటనలు, పెయిడ్ న్యూస్‌లను గుర్తించి పర్యవేక్షించడమే ఈ కమిటీ ప్రధాన బాధ్యతగా పనిచేస్తుందని ఆమె వివరించారు. ఈ జిల్లా స్థాయి కమిటీకి జాయింట్ కలెక్టర్ జి. సూరజ్ ధనుంజయ గనోరే చైర్మన్‌గా, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శివశంకర్ సభ్యుడిగా, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జె. మల్లికార్జునయ్య సభ్యుడిగా వ్యవహరిస్తారని ప్రకటించారు. జిల్లాలోని వార్తాపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, టీవీ ఛానళ్లు, కేబుల్ నెట్‌వర్క్‌లు, రేడియో, సినిమా హాళ్లు, బహిరంగ ప్రదేశాల్లోని ఆడియో-విజువల్ డిస్‌ప్లేలు, ఈ-పేపర్లు, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వాయిస్ సందేశాలు, సామాజిక మాధ్యమాల్లో



ప్రచారమయ్యే సమగ్ర రాజకీయ ప్రకటనలను ఎంసీఎంసీ కమిటీ నిరంతరం పరిశీలిస్తుంది. ముఖ్యంగా వార్తా కథనాల ముసుగులో ప్రచురితమయ్యే రాజకీయ ప్రకటనలను గుర్తించి, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పర్యవేక్షణ చేపడుతుంది. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు అనుకూలంగా లేదా ప్రతికూలంగా ప్రచురితమయ్యే చెల్లింపు వార్తలను గుర్తించడంతో పాటు, అభ్యర్థుల తరఫున ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా జరిగే రాజకీయ ప్రకటనలను కూడా ఈ కమిటీ నిశితంగా పర్యవేక్షిస్తుంది. నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం జరిగినట్లు గుర్తిస్తే సంబంధిత రిటర్నింగ్ అధికారికి వెంటనే సమాచారం అందించి, అభ్యర్థులకు నోటీసులు జారీ చేసేలా చర్యలు తీసుకుంటారు. అభ్యర్థులు వాస్తవంగా చేసిన ఎన్నికల ప్రచార వ్యయాలకు సంబంధించిన వివరాలను సమర్పించని సందర్భాల్లో, నిర్ధారించిన ప్రామాణిక రేట్ల ఆధారంగా ప్రకటనల వ్యయాన్ని అంచనా వేసి, నిబంధనల ప్రకారం సంబంధిత అభ్యర్థి ఎన్నికల వ్యయ ఖాతాలోనే నమోదు చేస్తారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని మీడియా సంస్థలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి స్పష్టం చేశారు. రాజకీయ ప్రకటనలు మరియు ఎన్నికల ప్రచారానికి సంబంధించిన వివిధ అంశాల్లో నిబంధనలను ఉల్లంఘించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆమె మీడియా ప్రతినిధులను, రాజకీయ పార్టీలను కోరారు.

ధర్మవరంలో వైసీపీ రాజకీయ డ్రామా.. నామినేషన్ల అలజడిపై మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్ర ఆగ్రహం

ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 16 : ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సందర్భంగా చోటుచేసుకున్న ఉద్రిక్త పరిస్థితులపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తీవ్రస్థాయిలో స్పందించారు. ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని, అయితే వైసీపీ నేతలు కావాలనే వివాదాలను సృష్టిస్తూ రాజకీయ ఉద్రిక్తతలకు ఆజ్యం పోస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు చించివేశారంటూ చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియను వివాదాస్పదం చేసి ప్రజల్లో అపోహలు సృష్టించేందుకు వైసీపీ తీవ్రంగా ప్రయత్నిస్తోందని, నిజంగా అడ్డుకోవాలనుకుంటే వైసీపీ నేతలు నామినేషన్లు దాఖలు చేసేవారే కాదని వ్యాఖ్యానించారు. మున్సిపాలిటీ నామినేషన్ల ప్రక్రియ సందర్భంగా ధర్మవరం పట్టణానికి ఎలాంటి సంబంధం లేని బయటి ప్రాంతాలకు చెందిన వ్యక్తులు వచ్చి వివాదాలు సృష్టించడంపై మంత్రి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. స్థానిక ఎన్నికల్లో పోటీ చేయడం, నామినేషన్లు దాఖలు చేయడం అభ్యర్థుల ప్రజాస్వామ్య హక్కు అని, ఈ ప్రక్రియ సజావుగా సాగేందుకు సహకరించాల్సింది పోయి బయటి వ్యక్తులను తీసుకొచ్చి అలజడి సృష్టించడం సరికాదన్నారు. ఉద్రిక్తతలకు కారణమైన వారిలో గతంలో వందకు పైగా క్రిమినల్ కేసులు, బైండోవర్ చర్యలు, హత్యాయత్నం వంటి తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొన్న వ్యక్తులు ఉన్నారన్న సమాచారం ఉందన్నారు. రాజకీయ



ప్రయోజనాల కోసం ఘర్షణాత్మక వాతావరణాన్ని సృష్టించడం బాధ్యతాయుతమైన రాజకీయ విధానం కాదని, శాంతిభద్రతలను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. ఘటనలో గాయాలయ్యాయని చెబుతూ వైసీపీ నేతలు వ్యవహరిస్తున్న తీరును మంత్రి సత్యకుమార్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. నిజంగా గాయాల తీవ్రత ఎంత ఉందనేది వైద్య పరీక్షలు, ఆధారాల ద్వారా తేలాల్సి ఉందన్నారు. అయితే, నడవలేని పరిస్థితి ఉన్నట్లు చూపిస్తూ, ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య సేవలు పొందాల్సిన రోగుల కోసం ఉంచిన వీల్‌చైర్లను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రజలకు ఉపయోగపడాల్సిన వైద్య సదుపాయాలను రాజకీయ ప్రచారానికి, డ్రామాలకు వాడుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆసుపత్రులు రాజకీయ ప్రదర్శనలకు వేదికలు కావని, పేదలకు సేవలు అందించే కేంద్రాలని స్పష్టం చేశారు. గతంలో వైకాపాను ప్రజలు తిరస్కరించడానికి ఇలాంటి రెచ్చగొట్టే, వివాదాస్పద రాజకీయ ధోరణులే కారణమని మంత్రి గుర్తుచేశారు. ప్రజలు అన్ని పరిణామాలను గమనిస్తున్నారని, ఎవరు ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉన్నారో, ఎవరు రాజకీయ లబ్ధి కోసం నాటకాలు ఆడుతున్నారో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. ధర్మవరం మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడమే తమ లక్ష్యమని, ఎన్నికల అధికారులు, పోలీసులకు అన్ని పార్టీలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అయితే, కావాలని రెచ్చగొట్టే చర్యలకు పాల్పడితే వాస్తవాల ఆధారంగా ప్రజాస్వామ్యబద్ధంగా తగిన రీతిలో సమాధానం చెబుతామని హెచ్చరించారు.

రాజకీయ ప్రత్యర్థులపై దాడులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం

మిథున్‌రెడ్డి ఘటనపై నిష్పక్షపాత విచారణ జరపాలి

బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి

మాజీ ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి

గుంతకల్లు (తెలుగు కలం) అక్టోబర్ 16 : రాజకీయంగా ఎదుర్కోలేని వారు దాడులకు దిగడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నాయకుడు వై. వెంకటరామిరెడ్డి అన్నారు. రాజంపేట ఎంపీ, రాయలసీమ ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిపై జరిగిన దాడి ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. రాజకీయాల్లో భిన్నాభిప్రాయాలు సహజమని, వాటిని ప్రజాస్వామ్య పద్ధతుల్లోనే పరిష్కరించుకోవాలని హితవు పలికారు.గుంతకల్లులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. పుంగనూరు మున్సిపాలిటీలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు వెళ్తున్న సమయంలో అడ్డంకులు ఎదురయ్యాయనే ఆరోపణలు, ఎంపీ మిథున్‌రెడ్డి కాన్వాయ్‌పై రాళ్ల దాడి జరిగినట్లు వచ్చిన వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ పరిణామాలపై అధికారులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి, ఘటన వెనుక ఉన్న వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.దాడి ఘటనలో గాయపడిన వారి పరిస్థితి, వాహనాలకు జరిగిన నష్టంపై కూడా విచారణ జరగాలని ఆయన అన్నారు. ప్రజాప్రతినిధులకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటనే ప్రశ్న తలెత్తుతోందని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ప్రతి



అభ్యర్థికి నామినేషన్ దాఖలు చేసుకునే అవకాశం కల్పించడం అధికారుల బాధ్యత అని స్పష్టం చేశారు.ప్రజా సమస్యలపై ప్రశ్నించడం, ప్రజల తరఫున నిలబడటం తమ రాజకీయ బాధ్యత అని వెంకటరామిరెడ్డి అన్నారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా ప్రజల గొంతుకగా నిలబడటాన్ని ఆపబోమని పేర్కొన్నారు. దాడులు, బెదిరింపులతో రాజకీయ ప్రత్యర్థులను భయపెట్టాలనే ప్రయత్నాలు సరికావని విమర్శించారు.పుంగనూరు ఘటనపై ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని, దాడికి పాల్పడినట్లు నిర్ధారణ అయిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా సాగేలా సంబంధిత అధికారులు తగిన భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షురాలు వై. నైరుతి రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజినేయులు, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోవింద నాయక్, మైనార్టీ నాయకులు మొయినుద్దీన్, పట్టణ అధ్యక్షుడు ఖలీల్, డ్యాం వల్లి, పోలింగ్ బూత్ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గూడూరులో స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహాలు

అధికారులకు కలెక్టర్ డా. ఏ. సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు

గూడూరు (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, స్ట్రాంగ్ రూమ్‌లు మరియు కౌంటింగ్ కేంద్రాల్లో అవసరమైన అన్ని మౌలిక వసతులు, భద్రతా ఏర్పాట్లను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి ఆదేశించారు. ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో పక్కాగా ఏర్పాట్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. శుక్రవారం గూడూరు మండల కేంద్రంలోని క్రీడా ప్రాంగణం ఇండోర్ భవనంలో ఏర్పాటు చేస్తున్న ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్‌తో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల వద్ద చేపట్టాల్సిన పనులపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.

సిబ్బంది సౌకర్యాలు, మౌలిక వసతులకు ప్రాధాన్యం

ఎన్నికల సిబ్బంది మరియు అధికారుల సౌకర్యార్థం డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాల్లో తగిన సదుపాయాలు కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. కేంద్రానికి వచ్చే వాహనాల రాకపోకలు, పార్కింగ్‌కు స్పష్టమైన ప్రణాళిక రూపొందించి, ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద రద్దీ ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. వాహనాల కోసం కేంద్రానికి సుమారు 100 మీటర్ల దూరంలో పార్కింగ్ స్థలాన్ని కేటాయించి, సిబ్బంది సులభంగా రాకపోకలు సాగించేలా మార్గాలు సిద్ధం చేయాలన్నారు. ప్రవేశం, నిష్క్రమణ ద్వారాలు, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ హాళ్లు, తాగునీరు మరియు మరుగుదొడ్లకు సంబంధించిన దిశా నిర్దేశక బోర్డులను (సూచికలు) స్పష్టంగా ఏర్పాటు చేయాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్‌ల నిర్వహణ, సామగ్రి పంపిణీ, స్వీకరణ ప్రక్రియలన్నీ ఎన్నికల నిబంధనలకు కచ్చితంగా లోబడి జరగాలని పేర్కొన్నారు. కౌంటింగ్ హాళ్లలో రిటర్నింగ్ అధికారి టేబుల్‌తో పాటు మిగిలిన టేబుళ్లను ప్రణాళికాబద్ధంగా అమర్చి, వార్డుల వారీగా, టేబుళ్ల వారీగా సామగ్రిని గుర్తించేందుకు బోర్డులు అమర్చాలని తెలిపారు. అదనంగా, ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బందికి నాణ్యమైన భోజనం, అల్పాహారం, తాగునీరు, పరిశుభ్రమైన



మరుగుదొడ్ల సౌకర్యాలు కల్పించడంతో పాటు, నిరంతర విద్యుత్ సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు ఉంచాలని పేర్కొన్నారు. అగ్నిప్రమాదాల నివారణకు ప్రతీ కేంద్రంలో ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లను అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ లేఅవుట్ మ్యాప్‌తో సహా అన్ని ఏర్పాట్లను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

పటిష్ట భద్రత, బారికేడింగ్ ఏర్పాటుకు ఎస్పీ ఆదేశం

ఎన్నికల నిర్వహణ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పటిష్టమైన శాంతిభద్రత చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పోలీసు అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద తగినంత పోలీసు బందోబస్తు కేటాయించడంతో పాటు ప్రవేశ, నిష్క్రమణ మార్గాల వద్ద బారికేడింగ్ ఏర్పాటు చేసి, వాహనాల రద్దీని మరియు పార్కింగ్‌ను క్రమబద్ధీకరించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది, అధికారులు, ఏజెంట్లకు ప్రత్యేక మార్గాలు కేటాయించి, అనధికార వ్యక్తుల ప్రవేశాన్ని కఠినంగా నిరోధించాలని ఎస్పీ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ హాళ్లు, పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేసి, ఎన్నికల సామగ్రి భద్రతను సమీక్షించాలని ఆదేశించారు. పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రశాంత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు ముందస్తు భద్రతా ప్రణాళికలను అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ ప్రియం వద, గూడూరు నగర పంచాయతీ కమిషనర్ ఏ.వి. రమేష్ బాబు, తహశీల్దార్ వెంకటేష్ నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గుత్తి మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల సెంటర్ల పరిశీలించిన కలెక్టర్

అనంతపురం (తెలుగు కలం) అక్టోబర్ 16 : అనంతపురం జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అత్యంత ప్రశాంతంగా, సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఓ. ఆనంద్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతల సమస్యలు కానీ, అవాంఛనీయ సంఘటనలు కానీ తలెత్తకుండా అన్ని ముందస్తు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన వెల్లడించారు. శుక్రవారం గుత్తి పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియతో పాటు ఏర్పాట్లను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఎన్నికల నిమిత్తం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా అధికారులతో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో తనిఖీ చేసి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన కలెక్టర్, జిల్లా వ్యాప్తంగా మున్సిపల్ నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొనసాగుతుందని, ఈ ప్రక్రియ మొత్తం మూడు రోజుల పాటు జరుగుతుందని స్పష్టం చేశారు. నామినేషన్ల ఘట్టం నిరాటంకంగా సాగేందుకు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, ఎంపిడిఓలకు ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ వేగవంతంగా సాగేందుకు అభ్యర్థులు కోరిన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలను





అధికారులు వీలైనంత త్వరగా, 24 గంటల వ్యవధిలోనే జారీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని ఆయన తెలిపారు. నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి సాంకేతిక, పరిపాలనాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతమైన చర్యలు చేపట్టామన్నారు. మున్సిపాలిటీ సెంటర్‌లో నామినేషన్ల కేంద్రాల పరిశీలన సందర్భంగా కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బందితో మాట్లాడారు. సిబ్బందికి ఎన్నికల నిర్వహణపై పూర్తిస్థాయి శిక్షణ అందింది లేనిది అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణ, అభ్యర్థుల నుంచి పత్రాల సేకరణ, నమోదు విధానం, అభ్యర్థులకు అందించాల్సిన రశీదులపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల హ్యాండ్ బుక్‌లోని ప్రొసీజర్స్, నిబంధనలను కూలంకషంగా చదువుకోవాలని సూచించారు. నామినేషన్ల ఘట్టంలో ఎలాంటి వివాదాలు, గొడవలకు తావులేకుండా ఆఖరి రోజున ప్రత్యేక మైక్ ద్వారా సమయం ముగింపును నిరంతరం అనౌన్స్ చేయించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సమయ పరిపాలన కోసం వాచ్ ఏర్పాటు చేయాలని, ప్రక్రియ పారదర్శకంగా జరగాలని మున్సిపల్ యంత్రాంగానికి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాష్ కుమార్, గుత్తి మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, తహసిల్దార్ పుణ్యవతితో పాటు ఇతర ఎన్నికల అధికారులు, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం జిల్లాలో వైభవంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రాల సందర్శన

అనంతపురము **(తెలుగు కలం) అక్టోబర్ 16 :** రైతు సాధికార సంస్థ అనంతపురం జిల్లా చీఫ్ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ శ్రీ లక్ష్మా నాయక్ గారి సహకారంతో, స్టేట్ ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ (ఎస్‌పీఎంయూ) బృందం ఆధ్వర్యంలో వివిధ జిల్లాల ప్రతినిధులతో కూడిన బృందం జిల్లాలోని పలు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించింది. ఈ పరిశీలనా కార్యక్రమంలో పల్నాడు, ప్రకాశం, మార్కాపురం, నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, కుప్పం, అన్నమయ్య, కడప, కర్నూలు మరియు నంద్యాల జిల్లాల నుంచి వచ్చిన జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు (డీపీఎంయూ), రైతు శాస్త్రవేత్తలు, మెంటర్లు, డీపీపీలు, వైఆర్‌ఎఫ్‌లు మరియు రైతు సాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. సందర్శనలో భాగంగా బృందం ముందుగా కూడేరు మండలం, జల్లిపల్లి గ్రామానికి చేరుకుని, అక్కడ ప్రకృతి వ్యవసాయ రైతు ఆదినారాయణ గారి మామిడి తోటను పరిశీలించింది. గత ఐదు సంవత్సరాలుగా పీఎమ్‌డీఎస్ విధానంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఆదినారాయణ గారి సాగు అనుభవాలను, పంటల నిర్వహణ పద్ధతులను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పక్కపక్కనే ఉన్న ప్రకృతి వ్యవసాయ మామిడి తోటను మరియు రసాయన వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్న మరో మామిడి తోటను బృందం లోతుగా



పోల్చి చూసింది. రెండు విధానాల్లో పంటల పెరుగుదల, నేల ఆరోగ్యం, సాగు వ్యయం మరియు నిర్వహణలో కనిపించిన ప్రత్యక్ష తేడాలను అధికారులు, శాస్త్రవేత్తలు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా గమనించారు. అనంతరం ఈ బృందం గార్లదిన్నె మండలం కొటంక గ్రామానికి చేరుకుని, అక్కడ 150 ఎకరాల విస్తీర్ణంలో జరుగుతున్న ప్రకృతి వ్యవసాయంలో భాగమైన 35 ఎకరాల కాంపాక్ట్ బ్లాక్‌ను పరిశీలించింది. కొటంక గ్రామానికి చెందిన రైతు మనోహర్ ప్రకృతి వ్యవసాయం ద్వారా పొందుతున్న ప్రయోజనాలను, తన సాగు పద్ధతులను అధికారులతో పంచుకున్నారు. పంటల వైవిధ్యం, నేల సారాన్ని పరిరక్షించే పద్ధతులు, సహజ సిద్ధమైన ఇన్‌పుట్‌ల వినియోగం మరియు కాంపాక్ట్ బ్లాక్ విధానం ద్వారా లభించే ఆర్థిక, పర్యావరణ ప్రయోజనాలపై ప్రధానంగా చర్చించారు. ఈ విస్తృత క్షేత్ర పరిశీలన ద్వారా వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయం, రసాయన వ్యవసాయం మధ్య ఉన్న స్పష్టమైన తేడాలను గ్రహించారు. అంతేకాకుండా పీఎమ్‌డీఎస్ మరియు కాంపాక్ట్ బ్లాక్ విధానాల విశిష్టతను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎం డాక్టర్ నవీన్, కన్సల్టెంట్ రాజా, డీపీఎంయూ వైపీ గణేష్, కమ్యూనికేషన్స్ విభాగం ప్రతినిధి కీర్తనతో పాటు రైతు సాధికార సంస్థ సిబ్బంది, స్థానిక రైతులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్యోగులు, పెన్షనర్ల సంక్షేమమే ధ్యేయం

విజయవంతంగా ముగిసిన రెండ్రోజుల పెన్షన్ అదాలత్

అనంతపురం **(తెలుగు కలం) అక్టోబర్ 16 :** ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించామని, పెన్షన్ అదాలత్‌లో స్వీకరించిన ఫిర్యాదులన్నింటినీ పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు అన్ని అవసరమైన చర్యలు చేపడుతున్నామని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్‌ఈ) ఎస్.శాంతిప్రియ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో బుధవారం, గురువారం రెండు రోజుల పాటు నిర్వహించిన పెన్షన్, జీపీఎఫ్ అదాలత్ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని ఆమె వెల్లడించారు. ఈ రెండు రోజుల కార్యక్రమంలో భాగంగా మొత్తం 75 పెన్షన్ అథరైజేషన్లు, 111 జీపీఎఫ్ అథరైజేషన్లను జారీ చేసినట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా పెన్షన్, జీపీఎఫ్, సీఎఫ్ఎంఎస్‌లకు సంబంధించి వచ్చిన 160 ఫిర్యాదులకు అక్కడికక్కడే వేగంగా పరిష్కారం అందించినట్లు



వివరించారు. రెండవ రోజు గురువారం కూడా ఉదయం, మధ్యాహ్న సమయాల్లో దరఖాస్తులను స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కారం చూపినట్లు చెప్పారు. స్థానికంగా పరిష్కారం కాకుండా మిగిలిపోయిన అర్జీలన్నింటినీ విజయవాడ ప్రధాన కార్యాలయానికి తీసుకువెళ్లామని, వాటిని కూడా పూర్తిగా పరిష్కరించే వరకు నిరంతరం మానిటరింగ్ చేస్తామని శాంతిప్రియ హామీ ఇచ్చారు. ఉద్యోగులు పదవీ విరమణ పొందిన తర్వాత ఎటువంటి ఇబ్బందులు లేకుండా తమకు రావలసిన అన్ని ప్రయోజనాలను సకాలంలో పొందేలా చూడటంతో పాటు, ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఈ విధమైన పెన్షన్ అదాలత్‌ను నిర్వహించడం ఇదే మొదటిసారి కాగా, రెండు రోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమానికి పెన్షనర్లు, ఉద్యోగుల నుంచి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో సహకరించిన జిల్లా యంత్రాంగానికి, పాల్గొన్న పెన్షనర్లకు మరియు మీడియా ప్రతినిధులకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

గుంటూరులో వేగవంతంగా మునిసిపల్ ఎన్నికల ఏర్పాట్లు

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

గుంటూరు (తెలుగు కలం) అక్టోబర్ 16 :ప్రతినిధి : రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు గుంటూరు నగరంలో ఎన్నికల ఏర్పాట్లు, నామినేషన్ల ప్రక్రియ అత్యంత పకడ్బందీగా కొనసాగుతున్నాయని గుంటూరు నగర పాలక సంస్థ (జిఎంసి) కమిషనర్, అడిషనల్ ఎలక్షన్ అధారిటీ కె. మయూర్ అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలను క్షేత్రస్థాయిలో విస్తృతంగా పరిశీలించారు. యాదవ బజార్‌లోని శ్రీకృష్ణ కళ్యాణ మండపం, ఐపిడి కాలనీలోని వార్డ్ సచివాలయం, నల్లచెరువు ఏఈ కార్యాలయం, కుందుల రోడ్డులోని వార్డ్ సచివాలయం, అలాగే బృందావన్ గార్డెన్స్ లోని జిఎంసి సర్కిల్ కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఆఫీసులను సందర్శించి సిబ్బంది హాజరును తనిఖీ చేశారు. నామినేషన్ల దాఖలుకు అవసరమైన పత్రాల లభ్యత, తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, ఈ నెల 14వ తేదీన రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో, ముందస్తు ప్రణాళిక ప్రకారం గుంటూరు నగర పరిధిలోని 76 వార్డులకు సంబంధించి శుక్రవారం



అన్ని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయాల్లో అధికారికంగా ఎన్నికల నోటీసు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల నిర్వహణను పర్యవేక్షించేందుకు మొత్తం 26 మంది రిటర్నింగ్ ఆఫీసర్లను నియమించామని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు శుక్రవారం ఎన్నికల నోటీసులు అందుకోవడంతో పాటు, షెడ్యూల్ ప్రకారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సైతం ప్రారంభించారని పేర్కొన్నారు. అభ్యర్థుల నుంచి నామినేషన్లను ఈ నెల 16, 17, 18 తేదీలలో ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 3:00 గంటల వరకు స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. నామినేషన్ల స్వీకరణ సజావుగా సాగేందుకు అవసరమైన స్టాట్యూటరీ, నాన్-స్టాట్యూటరీ సామగ్రితో పాటు అన్ని రకాల మౌలిక సదుపాయాలను సిద్ధం చేశామన్నారు. ఎన్నికల ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా నామినేషన్ల స్వీకరణ దశ నుంచి పోలింగ్, కౌంటింగ్ పూర్తయ్యే వరకు అన్ని దశలు ప్రశాంతంగా సాగేలా ప్రతి రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం వద్ద తగినంత పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులతో ప్రత్యేకంగా సమన్వయ సమావేశాలు కూడా నిర్వహిస్తున్నామని, గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఎన్నికలను విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసేందుకు యంత్రాంగం సన్నాహక చర్యలతో సిద్ధంగా ఉందన్నారు. మరోవైపు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల నిబంధనావళి) అమలులో ఉన్నందున, నగరవ్యాప్తంగా ఉన్న రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయడంతో పాటు పోస్టర్లు, బ్యానర్ల తొలగింపు ప్రక్రియను శరవేగంగా చేపడుతున్నామని కమిషనర్ వివరించారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులందరూ నిర్దేశిత ఎన్నికల నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అధికారులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

శ్రీ సత్యసాయి జిల్లాలో తీవ్ర ఉద్రిక్తత బాధితులను స్ట్రెచర్లపై మోస్తూ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి భారీ నిరసన

ధర్మవరం (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో మున్సిపల్ ఎన్నికల ప్రచారం సందర్భంగా రాజకీయ ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) శ్రేణులపై ప్రత్యర్థి వర్గాల నాయకులు భౌతిక దాడికి పాల్పడ్డారంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డెక్కారు. ఈ నిరసన కార్యక్రమం ధర్మవరంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వైసీపీ నాయకులు బాయపరెడ్డి, అదిప్ప, ఈశ్వరయ్య, బాలం గోపాల్‌లు స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అయితే, ప్రత్యర్థి వర్గాల దాడులను, పోలీసుల ఉదాసీన వైఖరిని నిరసిస్తూ కేతిరెడ్డి వినూత్న రీతిలో ఆందోళనకు పిలుపునిచ్చారు. గాయాలతో మంచానికే పరిమితమైన ఆ నలుగురు బాధితులను ఆసుపత్రి నుంచి కదిలించి, నేరుగా స్ట్రెచర్లపైనే ఉంచి పోలీస్ స్టేషన్ సర్కిల్ వరకు సుదీర్ఘంగా ర్యాలీగా తీసుకెళ్లారు. స్ట్రెచర్లపై బాధితులను రోడ్డుపై మోసుకుంటూ వెళ్లిన ఈ నిరసన ప్రదర్శన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ర్యాలీ అనంతరం వైఎస్సార్‌సీపీ శ్రేణులందరూ కలిసి స్థానిక పోలీస్ స్టేషన్‌ను ముట్టడించారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణం ఎదుట బైఠాయించి పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు.



శాంతిభద్రతలను పరిరక్షించడంలో పోలీసులు విఫలమయ్యారని, ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరగకుండా అధికార పార్టీ నాయకులు దాడులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలు, నాయకులపై దాడి చేసిన నిందితులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలని, బాధితులకు తక్షణమే న్యాయం చేయాలని కేతిరెడ్డి డిమాండ్ చేశారు. పార్టీ శ్రేణులకు అండగా నిలవడంలో తమ పోరాటం వెనకడుగు వేయదని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

కూటమి ప్రభుత్వంలో దళితులకు

అన్యాయం వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ ఆగ్రహం



నార్పల (తెలుగు కలం) అక్టోబర్ 16 : కూటమి ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల రిజర్వేషన్ల కేటాయింపులో దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ప్రభుదాస్ ఆరోపించారు. నార్పల మండలంలో ఇటీవల ప్రకటించిన ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల రిజర్వేషన్ల ప్రకటన దళితులను తీవ్ర నిరాశకు గురిచేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఎస్సీలకు దక్కాల్సిన 15 శాతం రిజర్వేషన్లకు కోత విధిస్తూ కేవలం 13.26 శాతం మాత్రమే కేటాయించడం దళిత సమాజ హక్కులను హరించడమేనని విమర్శించారు. ప్రభుత్వ విధానాల కారణంగా అర్హులైన అనేకమంది ఎస్సీ నాయకులు రాజకీయ పదవులకు, ప్రజాప్రాతినిధ్యానికి దూరమయ్యే ప్రమాదం ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకూ తగిన గుర్తింపు ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికైనా తన వైఖరిని పునరాలోచించుకుని, ఎస్సీలకు రాజ్యాంగపరంగా రావలసిన 15 శాతం రిజర్వేషన్లను తక్షణమే పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి సాకే రామాంజనేయులు, సింగనమల నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆంజనేయులుతో పాటు పార్టీ నాయకులు మారుతి, నాగేష్, దసరా బుల్లోడు, బండారు జయరాం, ఖాదర్‌పేట నాగేంద్ర, ఉపేంద్ర తదితరులు పాల్గొని తమ మద్దతు తెలిపారు.

కడప టీడీపీలో రాజీనామాల కలకలం!

నగర కోశాధికారి పదవికి, పార్టీ సభ్యత్వానికి మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి రాజీనామా



కడప (తెలుగు కలం) అక్టోబర్ 16 :తెలుగుదేశం పార్టీలో కడప నగర కోశాధికారిగా కొనసాగుతున్న మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. వ్యక్తిగత కారణాలతో పాటు పార్టీలో తనకు తగిన గుర్తింపు, న్యాయం లభించలేదనే ఆవేదనతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తన రాజీనామా లేఖలో పేర్కొన్నారు. కడప నగర టీడీపీ అధ్యక్షుడు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్‌కు, కడప ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి రెడ్డికి ఉద్దేశించి రాసిన లేఖలో తన రాజకీయ ప్రస్థానాన్ని వివరించారు. గతంలో సుమారు 30 సంవత్సరాల పాటు వైఎస్సార్ కుటుంబానికి విధేయుడిగా పనిచేశానని, అక్కడ తనకు న్యాయం జరగలేదనే కారణంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరినట్లు తెలిపారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం ఎమ్మెల్యే రెడ్డప్ప మాధవి రెడ్డి, ఆమె కుటుంబ సభ్యుడు రెడ్డప్ప శ్రీనివాస్ రెడ్డిపై నమ్మకంతో టీడీపీలో చేరినట్లు పేర్కొన్నారు. పార్టీ అధికారంలోకి రాకముందు నుంచే ఎమ్మెల్యే కోసం పనిచేశానని, అయినప్పటికీ తనకు తగిన న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీతి, నిజాయితీతో పనిచేసే తనలాంటి వారికి రాజకీయాల్లో అర్హత లేదనే అభిప్రాయం కలుగుతోందని ఆయన లేఖలో పేర్కొన్నారు. విలువ, గుర్తింపు లేని చోట కొనసాగలేనని స్పష్టం చేస్తూ, కడప నగర టీడీపీ కోశాధికారి పదవితో పాటు పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. తన రాజీనామాను ఆమోదించాలని నగర అధ్యక్షుడు పఠాన్ మన్సూర్ అలీ ఖాన్‌ను మలిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కోరారు.

కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయంలో ఉద్రిక్తత

సర్వర్ సమస్యపై వైసీపీ నిరసన



కళ్యాణదుర్గం (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపల్ కార్యాలయం వద్ద నామినేషన్ పత్రాల జారీ విషయంలో తీవ్ర ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. వైఎస్సార్‌సీపీ తరఫున మున్సిపల్ చైర్‌పర్సన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన హర్షిణి, పత్రాల జారీలో తీవ్ర జాప్యం జరిగిందంటూ మున్సిపల్ కార్యాలయం లోపల బైఠాయించి నిరసన తెలపడం స్థానికంగా పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటనపై మున్సిపల్ కమిషనర్ తక్షణమే స్పందిస్తూ, నామినేషన్ల ప్రక్రియలో జరిగిన ఆలస్యానికి సర్వర్ సాంకేతిక లోపమే కారణమని వివరణ ఇచ్చారు. నామినేషన్ల జారీ ఆన్‌లైన్ ప్రక్రియలో భాగంగా సర్వర్ నెమ్మదిగా పనిచేయడంతో కొంత ఆలస్యం జరిగిన మాట వాస్తవమేనని ఆయన అంగీకరించారు. అయితే, అధికారులు తమ విధుల నిర్వహణలో ఎవరి పట్ల ఎలాంటి పక్షపాతం గానీ, ద్వేషం గానీ చూపడం లేదని, నిబంధనలకు కట్టుబడే ప్రక్రియ కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. రాత్రి 10 గంటలైనా సరే దరఖాస్తుదారులకు అవసరమైన పత్రాలను పూర్తిస్థాయిలో అందజేస్తామని నచ్చజెప్పినప్పటికీ, వైఎస్సార్‌సీపీ నాయకులు వినకుండా ఉద్దేశపూర్వకంగా అందోళనకు దిగారని కమిషనర్ ఆరోపించారు. మరోవైపు మున్సిపల్ వర్గాలు సైతం స్పందిస్తూ, సాంకేతిక కారణాల వల్ల తలెత్తిన చిన్న జాప్యాన్ని అడ్డం పెట్టుకుని వైసీపీ నాయకులు అనవసరంగా రాజకీయ రచ్చ చేస్తూ అలజడి సృష్టించే ప్రయత్నం చేశారని పేర్కొన్నాయి. ఈ పరిణామాలు కళ్యాణదుర్గం ప్రాంతంలో తీవ్ర రాజకీయ వేడిని రాజేశాయి.

గుంతకల్లు మున్సిపల్ పీఠంపై విద్యావేత్త యశోద చూపు!

టీడీపీ తరపున అవకాశం వస్తే విస్తృత సేవకు సిద్ధం

బలమైన రాజకీయ నేపథ్యం, విద్యాసంబంధ అనుభవంతో ముందుకు..



గుంతకల్లు (తెలుగు కలం) అక్టోబర్ 16 : గుంతకల్లు పట్టణ రాజకీయాల్లో మున్సిపల్ చైర్మన్ పదవికి సంబంధించి కొత్త చర్చ తెరపైకి వచ్చింది. గుంతకల్లుకు చెందిన ప్రముఖ విద్యావేత్త, ఇండియన్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ప్రిన్సిపాల్ యశోద ఎస్. తెలుగుదేశం పార్టీ తరపున చైర్మన్ పదవికి అవకాశం లభిస్తే, పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించడంతో పాటు విస్తృతమైన ప్రజాసేవ చేయాలనే ఆకాంక్షతో ఉన్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు వెల్లడిస్తున్నాయి.?బీఏ, ఎల్ఎల్‌బీ, బీఈడీ, ఎంఏ ఉన్నత విద్యార్హతలు కలిగిన యశోద.. కేవలం విద్యాబోధనకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటున్నారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేయడం, పేద విద్యార్థులకు ఆర్థికంగా, విద్యాపరంగా చేయూతనందించడం, బలహీన వర్గాల సంక్షేమం కోసం పాటుపడటం ఆమె ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి. అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడటంతో పాటు, పట్టణ ప్రజలు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం మరియు మౌలిక సదుపాయాల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలనే సంకల్పంతో ఆమె ఉన్నారు.?యశోద కుటుంబానికి తెలుగుదేశం పార్టీతో దశాబ్దాల అనుబంధం ఉంది. ఆమె భర్త పవన్ కుమార్ గౌడ్ గతంలో మున్సిపల్ వార్డు కౌన్సిల్ సభ్యుడిగా ప్రజాసేవ చేశారు. అంతేకాకుండా, ఆమె కుటుంబ సభ్యులు రాజకీయ రంగంలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆర్. సాయినాథ్ గౌడ్ గుత్తి ఎమ్మెల్యేగా, ఆర్. శ్రీనాథ్ గౌడ్ గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్మన్‌గా, ఆర్. జితేంద్ర గౌడ్ గుంతకల్లు ఎమ్మెల్యేగా గతంలో సేవలు అందించారు. ఇలా బలమైన రాజకీయ కుటుంబ నేపథ్యం ఆమెకు అదనపు బలంగా నిలుస్తోంది.?తనకున్న విద్యాపరమైన అనుభవం, సామాజిక సేవల ద్వారా గుంతకల్లు ప్రజలకు మరింత చేరువ కావాలని యశోద భావిస్తున్నారు. అయితే, మున్సిపల్ చైర్మన్ పదవికి ఆమెను ఎంపిక చేయడం పూర్తిగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం నిర్ణయంపై ఆధారపడి ఉంది. స్థానిక రాజకీయ వర్గాల్లో మాత్రం ఆమె పేరు ప్రముఖంగా వినిపిస్తుండటం విశేషం.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా

గొల్లపల్లి రిజర్వాయర్‌లో ఐదుగురు మహిళల దుర్మరణం

పెనుకొండ (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : శ్రీ సత్యసాయి జిల్లా పెనుకొండ ప్రాంతంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. సరదాగా గడపడానికి వెళ్లిన విహారయాత్ర ఆ కుటుంబాల్లో తీరని రోదనను మిగిల్చింది. గొల్లపల్లి రిజర్వాయర్‌లో నీటిలో మునిగి ఐదుగురు మహిళలు ప్రాణాలు కోల్పోయిన ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఈ దుర్ఘటనతో పెనుకొండ ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురైంది.

ఘటన వివరాలు:

పెనుకొండ దర్గా పేట ఇసకవంక ప్రాంతానికి చెందిన ఐదుగురు మహిళలు అశ్విని (20), గాయత్రి (45), పుష్ప (35), మనిన్ (16), హాసిన్ (48) స్థానికంగా విహారయాత్ర నిమిత్తం గొల్లపల్లి రిజర్వాయర్ ప్రాంతానికి వెళ్లారు. అయితే రిజర్వాయర్‌లో లోతు ఎంత ఉందనే విషయం అంచనా వేయలేక, నీటిలో దిగిన వారు ప్రమాదవశాత్తు మునిగిపోవడంతో ప్రాణాలు కోల్పోయారు. సంతోషంగా సాగాల్సిన పర్యటన కాస్తా ఆ కుటుంబాలకు కన్నీటి సంద్రం మిగిల్చింది.

మంత్రి సవిత పరామర్శ మరియు నివాళి:

ఈ ఘటనపై రాష్ట్ర మంత్రి సవిత తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాంతకమైన ఈ దుర్ఘటన తనను కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం



పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, మంత్రి సవిత వెంటనే అక్కడకు చేరుకున్నారు. ఆసుపత్రిలో ఉంచిన మృతదేహాలకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మృతుల కుటుంబ సభ్యులను నేరుగా కలిసి, వారిని ఓదార్చి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలా ఆదుకుంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొని బాధిత కుటుంబాలకు సంఘీభావం తెలిపారు.

అధికార యంత్రాంగ నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం:

గొల్లపల్లి రిజర్వాయర్ వద్ద ఇలాంటి ప్రాణనష్టం జరగడం ఇదే మొదటిసారి కాదు. గతంలోనూ లోతు తెలియక, గుంతల ప్రమాదాలను గుర్తించలేక ఎంతోమంది నీటిపాలై ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం ఉన్నాయి. నీటిని చూడగానే సరదాగా కేరింతలు కొట్టడానికి వెళ్లే అమాయకులు అధికారుల నిర్లక్ష్యానికి బలైపోతున్నారు. ఇన్నిసార్లు ప్రమాదాలు జరుగుతున్నా,



రిజర్వాయర్ వద్ద కనీస భద్రతా చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంలో ఇరిగేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్య వైఖరి కారణంగానే వరుస ప్రాణనష్టాలు జరుగుతున్నాయని, అమాయకుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత రిజర్వాయర్ నిర్వహణ అధికారులు, జిల్లా యంత్రాంగం తక్షణమే స్పందించాలని డిమాండ్ చేస్తున్నారు. రిజర్వాయర్ చుట్టూ ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయడంతో పాటు, పర్యాచకులు లేదా స్థానికులు లోపలికి వెళ్లకుండా పటిష్టమైన భద్రతా చర్యలు, గస్తీని ఏర్పాటు చేయాలని ప్రజలు మరియు బాధిత కుటుంబాలు కోరుతున్నాయి. నిండు ప్రాణాలు బలైపోతున్నా అధికారులు మొద్దునిద్ర వీడకపోతే భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

మూలా నక్షత్ర వేళ ఇంద్రకీలాద్రికి పోటెత్తిన భక్తజనం పకడ్బందీ ఏర్పాట్లు

మూలా నక్షత్ర దర్శనానికి అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నారు. దాదాపు 2.5 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా. నేడు అమ్మవారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో భాగంగా అత్యంత కీలకమైన మూలా నక్షత్ర దర్శనానికి అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. సుమారు 2.5 లక్షల మంది భక్తులు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. రద్దీకి అనుగుణంగా దర్శన ఏర్పాట్లు, భద్రతా చర్యలను పటిష్ఠం చేశారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యమిస్తూ అన్ని క్యూలైన్లలో ఉచిత దర్శనానికి అనుమతిస్తున్నారు. సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించే సమయంలో మినహా మిగతా సమయాల్లో సాధారణ భక్తులకే పెద్దపీట వేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ, దేవాదాయ కమిషనర్ రామచంద్రమోహన్ తెలిపారు.అర్ధరాత్రి నుంచే దర్శనాలు: ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా ఇవాళ ఆరోరోజు దుర్గమ్మ మూలా నక్షత్రం రోజున సరస్వతీ దేవి అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మూలా నక్షత్రం సందర్భంగా అర్ధరాత్రి 12.49 గంటలకు అమ్మవారి దర్శనాలు ప్రారంభమయ్యాయి. తొలుత దుర్గగుడి ఈవో, చైర్మన్, పోలీసు కమిషనర్ సహా పలువురు ఉన్నతాధికారులు అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సామాన్య భక్తులకు దర్శనానికి అనుమతించారు. స్వర్ణ వీణాధారిణి సరస్వతీదేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు భారీగా భక్తులు తరలివస్తున్నారు. రికార్డు స్థాయిలో 22 గంటల పాటు దర్శనం కల్పించేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. రద్దీ నేపథ్యంలో అన్ని రకాల వీవీఐపీ, సిఫార్సు దర్శనాలను రద్దు చేశారు. ప్రొటోకాల్ వాహనాల రాకపోకలపైన ఆంక్షలు విధించారు.4,400 మంది పోలీసులతో బందోబస్తు: ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. కొండపైకి వచ్చే మార్గాలు, క్యూలైన్లు, ఆలయ పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిఘా ఏర్పాటు చేశారు. మొత్తం 4,400 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహిస్తున్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వర్షం కురిస్తే భక్తులను తరలించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను సిద్ధం చేశారు. కొండచరియల పరిస్థితిని ఎప్పటికప్పుడు పరిశీలించేందుకు ప్రత్యేక సాంకేతిక బృందాలను అందుబాటులో ఉంచారు.సాయంత్రం సీఎం పట్టువస్త్రాల సమర్పణ: రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 4 నుంచి 4.30 గంటల మధ్య ఈ కార్యక్రమం జరగనున్నట్లు అధికారులు వెల్లడించారు. సీఎం పర్యటన దృష్ట్యా ముఖ్యమంత్రి



భద్రతా సిబ్బంది ఆలయ పరిసరాల్లో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉన్నతాధికారులు ఏర్పాట్లను సమీక్షిస్తున్నారు.క్యూలైన్లలో సాఫీగా దర్శనాలు: మూలా నక్షత్రం సందర్భంగా భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని అధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద కొత్త క్యూ కాంప్లెక్స్ విధానాన్ని అమలు చేశారు. దీంతో క్యూలైన్లలో తోపులాటలు లేకుండా భక్తుల రాకపోకలు సాగుతున్నాయి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తూ విడతలవారీగా భక్తులను అనుమతిస్తున్నారు. దర్శనానికి రెండు నుంచి మూడు గంటల సమయం పడుతోందని, ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నామినేషన్ల దాఖలులో అవరోధాలు ఎదురైతే ఎన్నికల అధికారులను ఆశ్రయించండి: హైకోర్టు

స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో అవరోధాలు ఏర్పడినప్పుడు ఎన్నికల అధికారులను ఆశ్రయించవచ్చని అభ్యర్థులకు హైకోర్టు స్పష్టం చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల దాఖలు సమయంలో అవరోధాలు ఏర్పడినప్పుడు ఎన్నికల అధికారులను ఆశ్రయించవచ్చని అభ్యర్థులకు ఏపీ హైకోర్టు స్పష్టం చేసింది. అభ్యర్థుల వినతులపై నామినేషన్ల గడువు ముగిసేలోపు తగిన ఉత్తర్వులు జారీచేయాలని అధికారులకు సూచించింది. న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి గురువారం ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు.జడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీల ఎన్నికల సందర్భంగా నామినేషన్ల దాఖలుకు సాధారణ నామినేషన్ కేంద్రాలకు అదనంగా ఆయా జిల్లాల ఎన్నికల అధికారుల వద్ద ఒక్కో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా ఆదేశాలివ్వాలంటూ వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి హైకోర్టులో వ్యాజ్యం వేశారు. బుధవారం జరిగిన విచారణలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఏజీ దమ్మాలపాటి శ్రీనివాస్, రాష్ట్ర ఎన్నికల కమిషన్(ఎస్ఈసీ) తరఫున న్యాయవాది ఎన్.అశ్వనీకుమార్ వాదనలు వినిపించారు. నామినేషన్ల దాఖలు సమయంలో ఎవరికైనా అవరోధం కలిగితే సంబంధిత ఎన్నికల అధికారిని ఆశ్రయించవచ్చని చెప్పారు. జిల్లా కేంద్రంలో



ప్రత్యేక నామినేషన్ కేంద్రం ఏర్పాటుకు నిబంధనలు అనుమతించబోవన్నారు. బుధవారం ఈ వ్యాజ్యంపై వాదనలు ముగిశాయి. న్యాయమూర్తి గురువారం తీర్పు వెలువరించారు.కేసుల వివరాలు ఇచ్చేలా ఆదేశించండి : ఎన్నికల బరిలో నిలవాలనుకునే అభ్యర్థుల విజ్ఞప్తి మేరకు రాష్ట్రవ్యాప్తంగా వారిపై నమోదైన కేసుల వివరాలను వెంటనే ఇచ్చేలా పోలీసులు, రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ల అప్పిరెడ్డి గురువారం హైకోర్టులో పిటిషన్ వేశారు. ఆయన తరఫు న్యాయవాది ఈ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని కోరారు. నేడు(శుక్రవారం) విచారణ జరుపుతామని న్యాయమూర్తి జస్టిస్ వి.సుజాత తెలిపారు.నామినేషన్ల దాఖలు వ్యవధిని పెంచాలని వ్యాజ్యం : నామినేషన్ల దాఖలు వ్యవధిని ఆరు రోజులకు పెంచేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను ఆదేశించాలని కోరుతూ భారత చైతన్య యువజన పార్టీ(బీసీవైపీ) అధ్యక్షుడు బోడె రామచంద్రయాదవ్ హైకోర్టులో వ్యాజ్యం వేశారు. అభ్యర్థులకు సకాలంలో నో డ్యూస్, కుల ధ్రువపత్రాలు జారీచేసేలా అధికారులు, ఎస్ఈసీని ఆదేశించాలని కోరారు. గురువారం కోర్టు ప్రారంభం కాగానే పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేశ్‌చంద్ర స్పందిస్తూ ఈ వ్యాజ్యంపై అత్యవసరంగా విచారణ జరపాలని విజ్ఞప్తి చేశారు. న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి స్పందిస్తూ నేడు(శుక్రవారం) విచారణ జరుపుతా మన్నా రు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ : మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లో ఉందని రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున్ స్పష్టం చేశారు. సాధారణ, వ్యయ పరిశీలకులను నియమించి, వారికి అవసరమైన సామగ్రిని అందుబాటులో ఉంచినట్లు చెప్పారు. సాంకేతికత ద్వారా ఓటర్ల జాబితాల్లో తమ పేరు చూసుకునే వెసులుబాటు కల్పించినట్లు చెప్పారు. తొలిసారి ఓటు వేసేందుకు అవకాశం వచ్చిన యువత తప్పనిసరిగా ఈ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములై కావాలని కోరారు.

రాష్ట్రంలో పురపోరుకు నామినేషన్ల ఘట్టం 3 రోజులపాటు స్వీకరణ

రాష్ట్రంలో 100 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. రాష్ట్రంలో 100 పుర, నగరపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో నేడు(శుక్రవారం) ఉదయం 11 గంటల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. రిటర్నింగ్ అధికారి ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన తర్వాత నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది. 18వ తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు వేసేందుకు అనుమతిస్తారు. మేయర్, మున్సిపల్ చైర్‌పర్సన్ స్థానాలకు, 3,942 కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలకు కలిపి మొత్తం 5,485 కేంద్రాల్లో నామినేషన్లు స్వీకరించేందుకు ఏర్పాట్లు చేశారు.రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేశ్‌కుమార్, కమిషనర్ సంపత్‌కుమార్‌లు గురువారం పుర కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్లను సమీక్షించారు. ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఏర్పాట్ల విషయంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ జోరు పెంచింది. ఎన్నికలు జరుగుతున్న 28 జిల్లాలకు ఐఏఎస్ అధికారులను పరిశీలకులుగా నియమించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్‌చంద్ర పునేఠా పరిశీలకులతో గురువారం సమావేశమయ్యారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు ఉల్లంఘించకుండా నిరంతరం పర్యవేక్షించాలని ఎస్ఈసీ ఆదేశించారు.బ్యాలట్ పత్రంలో నోటా గుర్తు : రాష్ట్రంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు, ఇతర రాష్ట్రాల్లో గుర్తింపుపొందిన పార్టీలతో పాటు రిజిస్టరైన పార్టీలకు స్థానిక ఎన్నికల్లో గుర్తుల కేటాయింపుపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ గురువారం నోటిఫికేషన్ జారీ చేసింది. అదేవిధంగా మేయర్, వార్డు సభ్యులకు సంబంధించి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలకు గతంలో జారీ చేసిన గుర్తులే అమలులో ఉంటాయని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. బ్యాలట్ పత్రంలో నోటా గుర్తు చేర్చారు.అన్నింటినీ సిద్ధం చేసుకుంటూ : టికెట్ ఖరారైన వారితో పాటు ఇంకా స్పష్టత రాని ఆశావహులు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా అన్నీ సిద్ధం చేసుకుంటున్నారు. చివరి నిమిషంలో అధిష్ఠానం కరుణిస్తే క్షణం ఆలస్యం చేయకుండా నామినేషన్ దాఖలు చేసేందుకు సిద్ధంగా ఉంటున్నారు. ఈ క్రమంలో సెంటిమెంట్లు తెరపైకి వచ్చాయి. స్మరణార్థం స్థానిక ప్రముఖ దేవాలయాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. కొందరు తమ ఇష్టదైవాలను దర్శించుకుని, కొబ్బరికాయలు కొట్టి నామినేషన్ పత్రాలపై సంతకాలకు



సిద్ధమవుతున్నారు. మరికొందరు కుటుంబ సభ్యుల సమక్షంలో సెంటిమెంట్ రంగుల దుస్తులు ధరించి నామినేషన్ కేంద్రాల బాట పట్టేందుకు సన్నద్ధమవుతున్నారు.పత్రాల వేటలో పరుగులు : అభ్యర్థిత్వాలపై ఒకవైపు ఉత్కంఠ కొనసాగుతుంటే మరోవైపు 'నో డ్యూస్' సర్టిఫికెట్లు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, నామినేషన్ సెట్లు సిద్ధం చేసుకోవడం అభ్యర్థులకు కత్తి మీద సాములా మారింది. వ్యవధి తక్కువగా ఉండడంతో ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ ధ్రువ పత్రాలు సమకూర్చుకునేందుకు పరుగులు పెడుతున్నారు.మూడు రోజులు ఎలా ఉంటాయో : మున్సిపల్ పీఠాలను కైవసం చేసుకునేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలకు పదునుపెడుతుంటే క్షేత్రస్థాయిలో అభ్యర్థులు మాత్రం ముహూర్తాలు,

అది స్వీటు కాదు విషం! టన్నుల్లో కల్తీ కోవా, మిఠాయిలు స్వాధీనం



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో స్వీట్, డెయిరీ తయారీ కేంద్రాలపై టీజీ సేఫ్ కొరడా ఝుళిపించింది. సుమారు రూ.3.78 లక్షల విలువైన కల్తీ ఆహార పదార్థాలతో పాటు లైసెన్స్ లేకుండానే నిర్వహిస్తున్న డెయిరీ యూనిట్లను గుర్తించింది. ఆహారం జీవకోటికి ప్రాణాధారం. అదిప్పుడు స్వార్థపరుల చేతుల్లో విషంగా మారుతోంది. కల్తీ లేని నాణ్యమైన ఆహారం దొరకడం కష్టతరంగా మారింది. పాలు, నూనెలు, మసాలాలు, పండ్లు ఎక్కడ చూసినా ప్రతీది కల్తీమయమవుతోంది. పండుగల సమయాన్ని అదనుగా చేసుకొని మనం ఎంతో ఇష్టంగా తినే స్వీట్లు, పాల పదార్థాలను విషంగా మారుస్తున్నారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీరాయుళ్లపై టీజీ సేఫ్ అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు.

టీజీ సేఫ్ దాడులు చేపట్టిన ప్రాంతాలు

పండుగ సమయాన్ని ఆసరాగా చేసుకొని కల్తీరాయుళ్లు రెచ్చిపోతున్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లోని పలు స్వీట్లు, కోవా తయారీ కేంద్రాల్లో కల్తీ జరుగుతుందనే పక్కా సమాచారంతో టీజీ సేఫ్ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగానికి చెందిన 7 ప్రత్యేక బృందాలు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీస్ సిబ్బందితో కలిసి ఏకకాలంలో పలు ప్రాంతాల్లో తనిఖీలు చేశారు. జీడిమెట్లలోని భాగ్యలక్ష్మి స్వీట్స్ అండ్ బర్ఫీ, బాలాజీ మ్యాజిక్ మిఠాయి, యశోద డెయిరీలో సోదాలు నిర్వహించారు.అలాగే మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండలం చీర్యాలలోని మధుర డెయిరీ ప్రొడక్ట్స్, జల్‌పల్లిలోని దేశీ డెయిరీ స్వీట్స్, పీర్జాధిగూడలోని జగన్నాథ్ మిల్క్ డెయిరీ, షాలిబండలోని బేల ప్రాంతానికి చెందిన శంకర్‌యాదవ్ కోవా అండ్ పనీర్ వ్యాపార కేంద్రాలపై అధికారులు దాడులు చేశారు. ప్లాస్టిక్ కవర్లలో ప్యాక్ చేసి బస్సుల్లో తరలిస్తున్న 3.6 టన్నుల కోవాను అధికారులు సీజ్ చేశారు.

బైరెడ్డి శబరి తీవ్ర ఆగ్రహం

వైసీపీ అరాచక రాజకీయాలను సహించేది లేదు



నంద్యాల (తెలుగు కలం) అక్టోబర్ 16 :తిరుపతి, పుంగనూరు, రాయచోటిలో జరిగిన ఘటనలపై నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్‌సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. వైసీపీ శ్రేణుల దాడులను ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఎంపీ మిథున్ రెడ్డిపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, అయితే ఎన్నికల వేళ కావాలనే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అలజడి సృష్టిస్తోందని బైరెడ్డి శబరి ఆరోపించారు. కర్ణాటక నుంచి రౌడీలను తీసుకొచ్చి దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరగాలని, దాడులతో రాజకీయాలు చేయడం సరికాదని ఆమె స్పష్టం చేశారు. వైసీపీ దాడులకు కూటమి కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదని, కార్యకర్తలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీడీపీ కార్యకర్తలకు కేవలం జెండా పట్టడమే నేర్పించారని, ఎలాంటి పోరాటానికైనా కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. వైసీపీ అరాచక రాజకీయాలను ఇకపై సహించేది లేదని హెచ్చరించారు. దాడులకు పాల్పడిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఎన్నికల ప్రక్రియలో శాంతిభద్రతలను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని, రాజకీయ ప్రత్యర్థులపై దాడులు చేయడం ప్రజాస్వామ్యానికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. ఈ ఘటనలతో వైసీపీ మరోసారి తాను "గొడ్డలి పార్టీ" అని నిరూపించుకుందని ఎద్దేవా చేశారు. కూటమి కార్యకర్తల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడం ఎవరి వల్లా కాదని, దాడుల పేరుతో శ్రేణులను భయపెట్టలేరని స్పష్టం చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని బైరెడ్డి శబరి కోరారు. రాజకీయ పోరాటం ఏదైనా ఉంటే అది ప్రజాక్షేత్రంలోనే ఉండాలి తప్ప, దాడుల రూపంలో కాకూడదని ఆమె హితవు పలికారు.

గుత్తిలో మున్సిపల్ ఎన్నికల తీవ్ర ఉద్రిక్తత

కారు ధ్వంసం, పరస్పరం రాళ్లదాడికి యత్నం

గుత్తి (తెలుగు కలం) అక్టోబర్ 16 : ప్రతినిధి : అనంతపురం జిల్లా గుత్తి పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వేళ రాజకీయ వాతావరణం ఒక్కసారిగా తీవ్ర ఉద్రిక్తంగా మారింది. ఎన్నికల నామినేషన్ పత్రాలు స్వీకరించే ప్రక్రియ సాగుతున్న సమయంలో మున్సిపల్ కార్యాలయం వేదికగా తెదేపా, వైకాపా శ్రేణుల నడుమ తోపులాట, పరస్పరం రాళ్లదాడి యత్నం జరగడంతో శాంతిభద్రతల పరిస్థితి క్షీణించింది. నామినేషన్ పత్రాలు తీసుకునేందుకు గుత్తి మున్సిపల్ కార్యాలయానికి వచ్చిన వైఎస్సార్సీపీ నాయకుడు గంటా నరహరిని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు దాడికి యత్నించారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. అక్కడ ఉన్న తెదేపా నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నరహరి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ వెళ్లడంతో ఈ వివాదం చెలరేగిందని మరోవైపు తెదేపా నేతలు ఆరోపిస్తున్నారు. ఈ ఉద్రిక్తతల క్రమంలో నరహరి కారుపైకి కొందరు రాళ్లు రువ్వడంతో వాహనం అద్దాలు తీవ్రంగా ధ్వంసమయ్యాయి. మున్సిపల్ ఆఫీసు ఆవరణలోనే, పోలీసుల కళ్లెదుటే ఈ విధ్వంసం చోటుచేసుకున్నా శాంతిభద్రతలను కాపాడటంలో అధికారులు తీవ్రంగా విఫలమయ్యారని బాధితులు, వైకాపా నేతలు మండిపడుతున్నారు. ముందస్తు భద్రతా చర్యలు లేకపోవడం వల్లే పట్టణంలో ప్రతిపక్ష అభ్యర్థులను, నేతలను భయాందోళనలకు గురిచేసే అరాచక పరిస్థితులు నెలకొన్నాయని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వందలాది బైకులపై వచ్చిన దుండగులు కర్రలు, ఇనుప రాడ్లు పట్టుకుని వీధుల్లో బహిరంగంగా హల్‌చల్ చేస్తున్నారని వైకాపా నాయకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అటు తెదేపా నాయకులు సైతం ఈ ఘటనపై స్పందిస్తూ, గుత్తితో ఎలాంటి సంబంధం లేని వ్యక్తులు వచ్చి అనవసరంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తూ గొడవలు ప్రేరేపిస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రక్రియ నడుస్తున్న సమయంలో ఇటువంటి ఘర్షణలు చోటుచేసుకోవడం స్థానిక ప్రజల భద్రతను తీవ్ర ప్రశ్నార్థకంగా మార్చింది. గుత్తి పట్టణంలో ప్రజాస్వామ్యబద్ధంగా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేలా భద్రతను కట్టుదిట్టం చేయాలని స్థానికులు, ప్రజాస్వామ్యవాదులు కోరుతున్నారు. తక్షణమే స్పందించి రాళ్లదాడికి పాల్పడిన వారిపై, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్న మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.







తెలంగాణలో ఏసీబీ వల..

లంచం తీసుకుంటున్న ముగ్గురు అధికారుల అరెస్ట్

తెలంగాణ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం రెండు వేర్వేరు ప్రాంతాల్లో దాడులు నిర్వహించి, ముగ్గురు ప్రభుత్వ అధికారులను లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా రెవెన్యూ శాఖలో ఇద్దరు, హైదరాబాద్ విద్యుత్ శాఖలో ఒకరు ఏసీబీ వలకు చిక్కారు.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కీసర మండల డిప్యూటీ తహసీల్దార్ అమనగంటి సందీప్ కుమార్ రెడ్డి, వీఆర్వో నన్నూరి విజయ్ కుమార్ రెడ్డి ఒక ఫిర్యాదుదారుడి నుంచి లంచం డిమాండ్ చేశారు. బాధితుడి కుటుంబానికి చెందిన వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చట్టంలోని సెక్షన్ 22-ఏ నిషేధిత జాబితా నుండి తొలగించేందుకు వారు రూ. 5 లక్షలు లంచం కోరారు. ఇందులో భాగంగా రూ. 2.5 లక్షలు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు వీరిని పట్టుకున్నారు. డిప్యూటీ తహసీల్దార్ సూచన మేరకు కావలి బాలకృష్ణ అనే ప్రైవేట్ వ్యక్తి ద్వారా ఈ సొమ్మును స్వీకరించారు. ఏసీబీ అధికారులు లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని, ముగ్గురు నిందితులను నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.మరో ఘటనలో, హైదరాబాద్‌లోని సంతోష్‌నగర్ సబ్-డివిజన్ పరిధిలో గల మాదన్నపేట సెక్షన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న పండాల సంధ్యారాకేష్‌ను ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. ఆరు కొత్త విద్యుత్ మీటర్లను మంజూరు చేయడానికి ఆయన రూ. 1.2 లక్షలు లంచం డిమాండ్ చ

సీలింగ్ ఫ్యాన్ మొరాయిస్తోందా.. జెట్ స్పీడ్ లో తిరగాలంటే ఈ టిప్స్ ట్రై చేయండి



చలికాలంలో ఒక్క నెంబర్ ఫ్యాన్ స్పీడ్ కే చలి తట్టుకోలేం. అదే ఎండాకాలం వచ్చిందంటే ఫుల్ స్పీడ్ లో పెట్టినా గాలి ఆడదు. దీంతో సమ్మర్ సీజన్ మొత్తం చెమటలతోనే గడిచిపోతుంది. అయితే, ఈ సీలింగ్ ఫ్యాన్ ను ఒక్కసారి ముందే చెక్ చేసుకుంటే ఈ బాధలు తప్పుతాయి. మీ ఫ్యాన్ స్పీడ్ ను పెంచేందుకు ఈ టిప్స్ ట్రై చేస్తే సూపర్ ఫాస్ట్ గా తిరుగుతుంది. వేసవి వేడిలో సీలింగ్ ఫ్యాన్ నెమ్మదిగా తిరిగితే చల్లని గాలి అందక ఇబ్బంది పడతాం. అయితే, కొన్ని సులభమైన చిట్కాలతో ఫ్యాన్ వేగాన్ని పెంచి, గదిని చల్లగా మార్చవచ్చు. మీ ఫ్యాన్‌ను సూపర్ స్పీడ్‌తో తిరిగేలా చేసేయొచ్చు. అందుకు ఈ 8 టిప్స్ పనిచేస్తాయి. వీటిని సరిచేస్తే ఎంత పాత ఫ్యాన్ అయినా సూపర్ స్పీడ్ తో తిరగాల్సిందే. అవేంటో చూసేద్దాం..

ఫ్యాన్ శుభ్రం చేయడం

ఫ్యాన్ రెక్కలపై దుమ్ము, ధూళి పేరుకుపోతే గాలి ప్రవాహం తగ్గుతుంది. ఫలితంగా, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఫ్యాన్‌ను ఆపి, రెక్కలను తడి గుడ్డతో తుడవాలి. రెక్కల రెండు వైపులా శుభ్రం చేయడం ముఖ్యం. అలాగే, ఫ్యాన్ మోటార్ దగ్గర ఉండే బేరింగ్‌లను కూడా శుభ్రపరచాలి. దీనివల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ సాఫీగా తిరుగుతుంది. ప్రతి 15 రోజులకు ఒకసారి ఫ్యాన్‌ను శుభ్రం చేస్తే మంచి ఫలితాలు కనిపిస్తాయి.

కెపాసిటర్ పరిశీలన

సీలింగ్ ఫ్యాన్ వేగాన్ని నియంత్రించే ముఖ్యమైన భాగం కెపాసిటర్. ఇది మోటార్‌కు అవసరమైన శక్తిని అందిస్తుంది. కెపాసిటర్ పాడైతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. కెపాసిటర్ సమస్యను గుర్తించడానికి, ఫ్యాన్ హమ్ చేస్తుందా లేదా చేతితో రెక్కలను తిప్పాల్సి వస్తుందా అని చూడాలి. అలాంటి సంకేతాలు కనిపిస్తే, ఎలక్ట్రీషియన్ సహాయంతో కెపాసిటర్‌ను మార్చాలి. కొత్త కెపాసిటర్ కొనేటప్పుడు, పాత కెపాసిటర్‌తో సమానమైన వోల్టేజ్, కెపాసిటెన్స్ ఉన్నది ఎంచుకోవాలి.

బేరింగ్‌లకు లూబ్రికేషన్

ఫ్యాన్ మోటార్‌లోని బేరింగ్‌లు సాఫీగా తిరగడానికి సహాయపడతాయి. కాలక్రమేణా, ఈ బేరింగ్‌లు దుమ్ము, ధూళితో నిండి, రాపిడి పెరుగుతుంది. ఫలితంగా, ఫ్యాన్ వేగం తగ్గుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, బేరింగ్‌లను శుభ్రపరిచి, లూబ్రికేటింగ్ ఆయిల్ వేయాలి. లూబ్రికేషన్ వల్ల రాపిడి తగ్గి, ఫ్యాన్ వేగవంతంగా తిరుగుతుంది. అయితే, బేరింగ్‌లు పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, వాటిని మార్చడం మంచిది.

వోల్టేజ్ సరిచూసుకోవడం

ఫ్యాన్ వేగం వోల్టేజ్‌పై ఆధారపడి ఉంటుంది. ఇంట్లో వోల్టేజ్ తక్కువగా ఉంటే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. ఈ సమస్యను పరిష్కరించడానికి, ఇంటి వైరింగ్‌ను ఎలక్ట్రీషియన్‌తో చెక్ చేయించాలి. అవసరమైతే, వోల్టేజ్ స్టెబిలైజర్ ఉపయోగించడం మంచిది. సరైన వోల్టేజ్ అందితే, ఫ్యాన్ గరిష్ట వేగంతో తిరుగుతుంది.

రిమోట్ కంట్రోల్ సమస్యలు

రిమోట్ కంట్రోల్ ఉన్న ఫ్యాన్‌లలో, రిమోట్ సిగ్నల్ ఇబ్బందులు లేదా బ్యాటరీ సమస్యల వల్ల వేగం తగ్గవచ్చు. రిమోట్ బ్యాటరీలను మార్చి, ఫ్యాన్‌కు ఎలాంటి అడ్డంకులు లేకుండా ఉపయోగించాలి. అలాగే, రిమోట్ సరిగ్గా పనిచేస్తుందో లేదో చెక్ చేయాలి. సమస్య కొనసాగితే, రిమోట్‌ను రీసెట్ చేయడం లేదా మార్చడం అవసరం.

మోటార్ సమస్యలు

ఫ్యాన్ మోటార్‌లో దుమ్ము, ధూళి చేరడం వల్ల కూడా వేగం తగ్గవచ్చు. మోటార్‌ను శుభ్రపరిచి, లూబ్రికేషన్ చేస్తే సమస్య తొలగవచ్చు. అయితే, మోటార్ పూర్తిగా దెబ్బతిన్నట్లయితే, దానిని మార్చడం లేదా కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. మోటార్ పరిమాణం ఫ్యాన్ రెక్కలకు సరిపడినది కాకపోతే కూడా వేగం తగ్గుతుంది. అందుకే, ఫ్యాన్ కొనేటప్పుడు మోటార్ సామర్థ్యాన్ని చెక్ చేయాలి.

ఫ్యాన్ రెక్కల సమతుల్యత

ఫ్యాన్ రెక్కలు సమతుల్యంగా లేకపోతే, ఫ్యాన్ నెమ్మదిగా తిరుగుతుంది. రెక్కలు వంగిపోయాయా లేదా సరిగ్గా బిగించలేదా అని చూడాలి. అవసరమైతే, రెక్కలను సరిచేయడం లేదా మార్చడం మంచిది. సరైన పరిమాణంలో, బరువులో ఉన్న రెక్కలు ఫ్యాన్ వేగాన్ని పెంచుతాయి.పై దశలన్నీ పాటించినా ఫ్యాన్ వేగం పెరగకపోతే, కొత్త ఫ్యాన్ కొనడం మంచిది. సాధారణంగా, సీలింగ్ ఫ్యాన్ 10-20 సంవత్సరాలు పనిచేస్తుంది. దాని జీవితకాలం ముగిస్తే, కొత్త ఫ్యాన్‌తో మంచి గాలి ప్రవాహాన్ని పొందవచ్చు. కొత్త ఫ్యాన్ కొనేటప్పుడు, గది పరిమాణానికి తగిన రెక్కల పరిమాణం, మోటార్ సామర్థ్యం, శక్తి సామర్థ్యం గలది ఎంచుకోవాలి.

మే నెలలో టూర్ ప్లాన్ చేస్తున్నారా సమ్మర్లో ఈ బెస్ట్ ప్లేసెస్ మిస్సవ్వకండి





మే నెలలో భారతదేశంలోని ఈ గమ్యస్థానాలు చల్లని వాతావరణం, సుందరమైన ప్రకృతి దృశ్యాలతో పర్యాటకులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఊటీ, కొడైకానల్, మున్నార్‌లలోని కొండల సౌందర్యం, కన్యాకుమారిలో సముద్ర సంగమం, యెలగిరిలో నిర్మానుష్య వాతావరణం ప్రతి పర్యాటకుడికీ విభిన్న అనుభవాలను పంచుతాయి. ఈ సమ్మర్ సెలవులను ఈ ప్రదేశాల్లో గడపడం ద్వారా మీరు ప్రకృతితో మమేకమై, మరపురాని జ్ఞాపకాలను సృష్టించుకోవచ్చు.

1.యెలగిరి, తమిళనాడు

తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

1.యెలగిరి, తమిళనాడు తమిళనాడులోని వెల్లూరు జిల్లాలో ఉన్న యెలగిరి, నిర్మానుష్యమైన కొండ స్థలంగా పర్యాటకులను ఆకర్షిస్తుంది. నాలుగు కొండల మధ్య ఉన్న ఈ ప్రాంతం స్వచ్ఛమైన తేనె, సుందరమైన లోయలతో ప్రసిద్ధి చెందింది. పుంగనూర్ సరస్సులో బోటింగ్, స్వామిమలై హిల్ వద్ద ట్రెక్కింగ్, జలగంపరై జలపాతం సందర్శన ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెల చివరిలో జరిగే సమ్మర్ ఫెస్టివల్ సాంస్కృతిక కార్యక్రమాలు, పుష్ప ప్రదర్శనలతో పర్యాటకులను ఆకట్టుకుంటుంది.

2. కొడైకానల్, తమిళనాడు

తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

2. కొడైకానల్, తమిళనాడు తమిళనాడులోని పళని కొండల్లో ఉన్న కొడైకానల్, “కొండల యువరాణి”గా పిలవబడుతుంది. ఈ హిల్ స్టేషన్ దట్టమైన అడవులు, జలపాతాలు, పొగమంచుతో కూడిన లోయలతో ప్రకృతి ప్రేమికులకు స్వర్గధామంగా ఉంటుంది. కొడై సరస్సులో బోటింగ్, కోకర్స్ వాక్‌లో సూర్యోదయ దృశ్యాలు, పిల్లర్ రాక్స్ వద్ద ప్రకృతి సౌందర్యం ఆస్వాదించడం ఇక్కడి ప్రత్యేకతలు. మే నెలలో చల్లని వాతావరణం ఈ ప్రాంతాన్ని కుటుంబ సెలవులకు అనువైన గమ్యస్థానంగా చేస్తుంది.

కన్యాకుమారి, తమిళనాడు

భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది. కన్యాకుమారి, తమిళనాడు భారతదేశంలోని దక్షిణాంత్య గమ్యస్థానమైన కన్యాకుమారి, మూడు సముద్రాల సంగమ స్థానంగా ప్రసిద్ధి చెందింది. ఈ ప్రాంతంలో సూర్యోదయ, సూర్యాస్తమయ దృశ్యాలు అద్భుతంగా ఉంటాయి. వివేకానంద రాక్ మెమోరియల్, తిరువళ్లువర్ విగ్రహం, కుమారి అమ్మన్ ఆలయం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. మే నెలలో వాతావరణం వేడిగా ఉన్నప్పటికీ, సముద్ర గాలులు ఆహ్లాదకరమైన అనుభవాన్ని అందిస్తాయి. ఈ ప్రదేశం ఆధ్యాత్మిక, సాంస్కృతిక పర్యాటనకు అనువైనది.

3 / 5

ఊటీ, తమిళనాడు

తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది. ఊటీ, తమిళనాడు తమిళనాడులోని నీలగిరి కొండల్లో ఉన్న ఊటీ, సమ్మర్ సెలవులకు అనువైన గమ్యస్థానం. ఈ కొండ స్థలం చల్లని వాతావరణం, ఆకుపచ్చని తేయాకు తోటలు, సుందరమైన సరస్సులతో పర్యాటకులను ఆకర్షిస్తుంది. ఊటీ సరస్సులో బోటింగ్, బొటానికల్ గార్డెన్ సందర్శన, నీలగిరి మౌంటైన్ రైల్వేలో ప్రయాణం ఇక్కడి ప్రధాన ఆకర్షణలు. డోడ్డబెట్ట శిఖరం నుంచి కనిపించే పరిసర ప్రాంతాల విహంగ వీక్షణం పర్యాటకులకు మరపురాని అనుభవాన్ని అందిస్తుంది. మే నెలలో ఇక్కడ జరిగే ఫ్లవర్ షో సందర్శకులకు అద్భుతమైన అనుభూతిని పంచుతుంది.

3. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్

డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి. డార్జిలింగ్, పశ్చిమ బెంగాల్ డార్జిలింగ్ భారతదేశంలో మే నెలలో ప్రయాణించడానికి ఉత్తమమైన ప్రదేశాలలో ఒకటి, దాని మనోహరమైన టీ తోటలు కాంచన్‌జంగా దృశ్యాలతో. ఈ పశ్చిమ బెంగాల్ హిల్ స్టేషన్ పర్వతాలు, సూర్యోదయం స్థానిక టీని ఇష్టపడే వారికి ఆనందంగా ఉంటుంది. మీరు నగరంలో ఉండి, ఈ నిర్మాణాన్ని సందర్శించాలనుకుంటే, ఉత్కంఠభరితమైన సూర్యోదయ దృశ్యాన్ని చూడటానికి టైగర్ హిల్ మీ జాబితాలో ఉండాలి.



జీవితాన్ని నాశనం చేసే ఒకే ఒక్క అలవాటు

ఈ విషయాలపై సెల్ఫ్ కంట్రోల్ మీకుందా



సెల్ఫ్ కంట్రోల్ అనేది జీవితంలో అన్ని అంశాల్లో సమతుల్యతను తెస్తుంది. ఆరోగ్యం, మానసిక శాంతి, సామాజిక సంబంధాలు, విజయం కోసం కంట్రోల్ కీలకం. చిన్న మార్పులతో ఈ అలవాటును పెంపొందించుకోవడం దీర్ఘకాల సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కసారి జీవితంపై ఈ పట్టు సాధించగలిగితే మీ లైఫ్ లో ఎన్నో మార్పులు చూడగలుగుతారు. ఇదే మీకు విజయాన్ని మరింత చేరువ చేస్తుంది. జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం సాధించడానికి అన్ని అంశాల్లో సెల్ఫ్ కంట్రోల్ అవసరమని నిపుణులు చెప్తున్నారు. నియంత్రణ లేని అలవాట్లు మీకుంటే అవి మీకు కొత్త సమస్యలను తెచ్చిపెడతాయని, సక్సెస్ నుంచి మరింత దూరం చేస్తాయని అంటున్నారు. మరి ఆ సెల్ఫ్ కంట్రోల్ పాటించాల్సిన విషయాలేంటో మీరూ తెలుసుకోండి.

సెల్ఫ్ కంట్రోల్ ఎందుకు అవసరం..

సెల్ఫ్ కంట్రోల్ అంటే స్వీయ నియంత్రణ జీవన శైలిని సమతుల్యంగా ఉంచుతుంది. ఆహారం, వ్యాయామం, పని, వినోదం వంటి విషయాల్లో అతిగా చేయడం శారీరక, మానసిక ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదాహరణకు, అతిగా ఆహారం తీసుకోవడం ఊబకాయానికి, అతిగా పని చేయడం ఒత్తిడికి దారితీస్తుంది. ఏ విషయంలోనైనా కంట్రోల్‌తో ఉండటం దీర్ఘకాల శ్రేయస్సును అందిస్తుంది.

శారీరక ఆరోగ్యంపై ప్రభావం

ఆహారంలో సెల్ఫ్ కంట్రోల్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కేలరీలు, చక్కెర, కొవ్వు పదార్థాలను సమతుల్యంగా తీసుకోవడం బరువు నిర్వహణకు సహాయపడుతుంది. మద్యం, ధూమపానం వంటి అలవాట్లను నియంత్రించడం గుండె ఆరోగ్యం, కాలేయ పనితీరును కాపాడుతుంది. కంట్రోల్‌తో వ్యాయామం చేయడం శరీర దృఢత్వాన్ని పెంచుతుంది.

మానసిక శాంతికి దోహదం

సెల్ఫ్ కంట్రోల్ మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. అతిగా ఆలోచించడం, పని ఒత్తిడి, సామాజిక మాధ్యమ వినియోగం మనసును అలసిపోయేలా చేస్తాయి. సమయాన్ని సమర్థవంతంగా నిర్వహించడం, విశ్రాంతికి ప్రాధాన్యం ఇవ్వడం మానసిక స్థిరత్వాన్ని అందిస్తుంది. ధ్యానం, యోగా వంటి అభ్యాసాలు మనసును శాంతపరుస్తాయి.

సామాజిక సంబంధాల్లో కంట్రోల్

మాటలు, ప్రవర్తనలో కంట్రోల్‌తో ఉండటం సంబంధాలను బలపరుస్తుంది. అతిగా విమర్శించడం, ఆగ్రహం చూపడం సంబంధాలను దెబ్బతీస్తుంది. ఓపిక, సానుభూతితో సమతుల్యంగా వ్యవహరించడం గౌరవాన్ని సంపాదిస్తుంది. ఇతరులతో సమయం గడపడంలో కూడా కంట్రోల్ అవసరం.

ఆచరణలో తీసుకోవలసిన స్టెప్స్

సెల్ఫ్ కంట్రోల్‌ను అలవాటు చేసుకోవడానికి చిన్న దశలు వేయండి. ఆహార భాగాలను నియంత్రించండి. పని, విశ్రాంతి కోసం సమయం కేటాయించండి. రోజువారీ లక్ష్యాలను వాస్తవికంగా నిర్దేశించండి. అతిగా ఖర్చు చేయడం, సమయం వృధా చేయడం తగ్గించండి. కంట్రోల్‌తో జీవన శైలిని సమతుల్యం చేయండి.

గ్యాస్ అసిడిటీతో ఇబ్బంది పడుతున్నారా ఉపశమనం కోసం ఈ యోగాసనాలు చేయండి



గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి సమస్యలు ఈ రోజుల్లో చాలా సాధారణ ఆరోగ్య సమస్యలుగా మారాయి. దీనికి కారణం అనారోగ్యకరమైన జీవనశైలి, తప్పుడు ఆహారపు అలవాట్లు. అటువంటి పరిస్థితిలో కడుపు సంబంధిత సమస్యల నుంచి నివారణకు కొన్ని యోగా ఆసనాలు కూడా చేయవచ్చు. అవి ఏంటంటే.. నేటి బిజీ జీవనశైలిలో ప్రజలకు వ్యాయామం చేయడానికి చాలా తక్కువ సమయం దొరుకుతుంది. అంతేకాదు బయటి ఆహారం ఎక్కువగా తినడం, చెడు జీవనశైలి కారణంగా చాలా మందికి కడుపులో గ్యాస్, ఆమ్లత్వం లేదా మలబద్ధకం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. అటువంటి పరిస్థితిలో ఇటువంటి సమస్యల నుంచి బయటపడేందుకు బాధితులు రకరకాల మందులు తీసుకుంటారు. అనేక రకాల వంటింటి చిట్కాలను ట్రై చేస్తారు. అయితే ఎన్ని చేసినా కూడా ఒకొక్కసారి పెద్దగా ప్రభావం చూపించదు. మీరు కూడా ఈ కడుపు సంబంధిత సమస్యలతో బాధపడుతుంటే క్రమం తప్పకుండా యోగా సాధన చేయవచ్చు. ఇందుకు కొన్ని ఆసనాలు ఉన్నాయి.. వీటిని సాధన చేయడం వల్ల గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. దీని గురించి యోగా నిపుణుల సలహా తెలుసుకుందాం. వజ్రాసనం, నౌకాసనం, అర్ధ మత్స్యేంద్రాసనం, పవనముక్తాసనం, భుజంగాసనం ద్వారా గ్యాస్, అసిడిటీ, మలబద్ధకం వంటి కడుపు సంబంధిత సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చని యోగా నిపుణుడు డాక్టర్ సంపూర్ణ తెలిపారు. మీరు ఈ యోగాసనాలను ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో క్రమం తప్పకుండా సాధన చేయాలి. కపాలభాతి, భస్త్రికా వంటి ప్రాణాయామం కూడా చాలా ప్రభావవంతంగా ఉంటాయి.

పూర్వీకుల మేధస్సుకి చిహ్నం ఈ 8 శివాలయాలు.. ఒకే రేఖాంశంపై నిర్మాణం

నౌకాసనం: నౌకాసన చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద మీ వీపుపై పడుకుని, మీ చేతులను మీ తొడల దగ్గర నేలపై ఉంచండి. శరీరాన్ని నిటారుగా .. వదులుగా ఉంచండి. దీని తరువాత శ్వాస తీసుకుంటూ, మీ తల, కాళ్ళు , మొత్తం శరీరాన్ని 30 నుండి 45 డిగ్రీల వరకు పైకి ఎత్తండి. శరీరాన్ని పడవ భంగిమలోకి తీసుకురావడానికి ప్రయత్నించండి. మీ పాదాల చీలమండలను మీ కళ్ళకు అనుగుణంగా తీసుకురండి. ఈ %ఎ%- ఆకారపు ఆకారంలో దాదాపు 20 నుంచి 30 సెకన్లు ఉండండి. నెమ్మదిగా గాలి వదిలి మీ సాధారణ స్థితికి తిరిగి చేరుకోండి.

అర్ధ మత్స్యేంద్రాసనం: అర్ధ మత్స్యేంద్రాసనము చేయడానికి ముందుగా యోగా మ్యాట్ మీద కూర్చోండి. దీని తరువాత కుడి కాలును వంచి, ఎడమ కాలు కింద ఉంచండి. దీని తరువాత ఎడమ కాలును వంచి కుడి కాలు వైపు ఉంచండి. కుడి చేతితో ఎడమ కాలు మోకాలిని పట్టుకుని, ఎడమ చేతిని వెనుకకు ఉంచాలి. మీ మెడను మీ ఎడమ భుజం వైపుకు వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై మరొక వైపు పునరావృతం చేయండి.

వజ్రాసనము: వజ్రాసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దీనిని చేయడానికి యోగా మ్యాట్ మీద మోకాళ్లపై కూర్చోండి. దీని తరువాత రెండు పాదాల బొటనవేళ్లను కలిపి, మడమలు పిరుదుల బయటి భాగాన్ని తాకే విధంగా కూర్చోవాలి. మెడ, వీపు, తలను నిటారుగా ఉంచండి. ఇప్పుడు మీ రెండు చేతులను మోకాళ్లపై ఉంచండి. సౌకర్యవంతమైన స్థితిలో కూర్చోండి. దీని తరువాత నెమ్మదిగా గాలి పీల్చుకుని, వదలండి. మొదట్లో ఈ స్థితిలో 15 నుంచి 20 నిమిషాలు కూర్చుని, క్రమంగా సమయాన్ని పెంచుకోండి.

పవన్ముక్తాసనం: పవనముక్తసనం జీర్ణక్రియను మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. గ్యాస్ సమస్య నుంచి ఉపశమనం కలిగిస్తుంది. ఈ యోగాసనం చేయడానికి యోగా మ్యాట్‌పై నేరుగా పడుకోండి. దీని తరువాత, శ్వాస తీసుకుంటూ కాళ్ళను 90 డిగ్రీల వరకు పెంచండి. ఇప్పుడు గాలి వదులుతూ మీ కాళ్ళను వంచండి. మీ మోకాళ్ళను మీ ఛాతీ వరకు తీసుకురావడానికి ప్రయత్నించండి. దీని తరువాత అరచేతితో మోకాళ్ళను పట్టుకోండి. దీని తరువాత మీ తల పైకెత్తి, మీ నుదిటిని మీ మోకాళ్లకు తాకండి. ఇప్పుడు సాధారణంగా శ్వాస తీసుకోండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉన్న తర్వాత, మొదట తలను, తరువాత పాదాలను నేలపై ఉంచి తిరిగి మొదటి స్థానానికి వెళ్ళండి.

భుజంగాసనము: భుజంగాసనం జీర్ణక్రియకు ప్రయోజనకరంగా ఉండటమే కాదు కడుపు కొవ్వును తగ్గించడంలో కూడా సహాయపడుతుంది. ఈ ఆసనం వేయడానికి యోగా మ్యాట్ బోర్లా పడుకొని రెండు కాళ్ళు దగ్గరగా ఉంచి నేలమీద ఆనించాలి. రెండు చేతులను ఛాతీకి దగ్గరగా నేలమీద ఉంచాలి. కొద్దిగా శ్వాస పీల్చి, తలపైకి ఎత్తి నడుమును వెనుకకు వీలైనంత వరకు వంచాలి.. ఆకాశం వైపు చూస్తున్నట్లుగా మీ మెడను వెనక్కి వంచండి. ఈ స్థితిలో కొన్ని సెకన్ల పాటు ఉండి, ఆపై నెమ్మదిగా మునుపటి స్థానానికి తిరిగి రండి.

తెలుగుకలం
TELUGUKALAM TELUGUDAILY తెలుగు దిన పత్రిక

గుడ్ న్యూస్ చెప్పిన జియో.. 2030 నాటికి 6జీ నెట్ వర్క్..!



టెలికాం టెక్నాలజీలో తదుపరి దశకు జియో ప్లాట్‌ఫామ్స్ సన్నద్ధమవుతోంది. 2030 కల్లా 6జీ వాణిజ్యపరంగా ప్రారంభించేందుకు ఆ కంపెనీ సిద్ధమవుతుంది. సొంతంగా కొత్త మార్కెట్లలోకి ప్రవేశించకుండా, భాగస్వామ్యాల ద్వారా తన టెక్నాలజీని అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకువెళ్లాలని కూడా ఈ సంస్థ ఆలోచిస్తోంది. జియో ఐపీఓ మీడియా మీట్‌లో జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆకాష్ అంబానీ దీనిపై స్పందించారు. 6జీ ప్రమాణాల అభివృద్ధికి తమ సంస్థ దోహదపడుతోందని, తమ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ భారతదేశంలోనూ, విదేశాలలోనూ అవకాశాలను కల్పిస్తుందని భావిస్తున్నట్లు చెప్పారు. 6జీ టెక్నాలజీ ఇంకా ప్రామాణీకరణకు ముందు దశలోనే ఉందని, 2029 నాటికి ప్రమాణాలు ఏర్పడే అవకాశం ఉందని అంబానీ అన్నారు. 2030వ దశకం ప్రారంభంలో వాణిజ్యపరమైన విస్తరణలు మొదలవుతాయని అంచనా వేస్తున్నారు. జియో 6జీని ప్రధానంగా ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్‌గా చూస్తోందని, తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తుందని ఆయన వివరించారు. "మాకు, 6జీ ఒక సాఫ్ట్‌వేర్ అప్‌గ్రేడ్ కాబోతోంది. మేము మా సమగ్రమైన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌లో పెట్టుబడులు కొనసాగిస్తాము" అని అంబానీ పేర్కొన్నారు. ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి, ప్రతి భారతీయుడికి సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడమే జియో విస్తృత లక్ష్యమని ఆయన వివరించారు. రష్యాతో కాళ్లబేరానికి ట్రంప్.. డీజిల్ కొనుగోలుకు అమెరికా సిద్ధమని ప్రకటన.. ఆంక్షలు ఎత్తివేత.. జియో ప్లాట్‌ఫామ్స్ కొత్త మార్కెట్లలోకి నేరుగా ప్రవేశించకుండా స్థానిక సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా తన అంతర్జాతీయ వ్యాపారాన్ని విస్తరించుకోవాలని చూస్తోంది. తాము ప్రారంభించినది ఒక ప్రత్యేకమైన ప్లాట్‌ఫామ్, కేవలం హార్డ్‌వేర్ టెక్నాలజీ లేదా సాఫ్ట్‌వేర్ లైసెన్స్ అమ్మడం కన్నా, స్థానిక సంస్థలకు మేనేజ్డ్ సర్వీస్ భాగస్వామిగా మారడమే మా వ్యాపార నమూనా అని వివరించారు. కంపెనీ ఇప్పటికే తన ఎండ్-టు-ఎండ్ టెక్నాలజీ స్టాక్‌ను సొంత నెట్‌వర్క్‌పై నిర్వహిస్తోందని, తమ తమ మార్కెట్లలో ఈ ప్లాట్‌ఫామ్‌ను ఉపయోగించుకోగల తగిన భాగస్వాములను గుర్తించాలని కోరుకుంటున్నట్లు అంబానీ తెలిపారు.జి తాము కొత్త మార్కెట్లలోకి వెళ్లి ప్రవేశించాల్సిన అవసరం ఉందని నమ్మడం లేదన్నారు. తమ టెక్నాలజీ, ఎండ్-టు-ఎండ్ స్టాక్ ఆ భాగస్వాములకు కొత్త మార్కెట్ అవకాశాలను కల్పిస్తుందని తాము విశ్వసిస్తున్నాని పేర్కొన్నారు. జియో ప్లాట్‌ఫామ్స్‌కు ఉన్న నాలుగు కీలక అవకాశాల రంగాలను అంబానీ వివరించారు. మొబైల్ సేవలు, హోమ్ కనెక్టివిటీ, ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్, దాని ప్రధాన సాంకేతికతల ద్వారా ఆదాయాన్ని సంపాదించడం. కంపెనీ సమగ్ర సాంకేతిక పరిజ్ఞానం, టెక్నాలజీ విలువ గొలుసు అంతటా పాలుపంచుకునే సామర్థ్యాన్ని ఇస్తుందని, తద్వారా దాని ప్రస్తుత టెలికాం వ్యాపారానికి మించి అవకాశాలను సృష్టిస్తుందని ఆయన అన్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

వాహనదారులకు అలర్ట్.. పెట్రోల్‌పై పన్ను పెంపు, డీజిల్‌పై తగ్గింపు

నేటి నుంచి అమల్లోకి..

అంతర్జాతీయ ఇంధన విపణిలో ముడి చమురు ధరల తీవ్ర ఊగిసలాట, ఉద్రిక్తతల నడుమ భారత ప్రభుత్వం చమురు శుద్ధి కర్మాగారాల (రిఫైనరీలు) అదనపు లాభాలపై విధించే విండ్‌ఫాల్ పన్ను రేట్లను సవరించింది. పెట్రోల్, డీజిల్ ఎగుమతులపై విధిస్తున్న ప్రత్యేక అదనపు ఎక్సైజ్ సుంకాన్ని భారీగా మారుస్తూ కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ కస్టమ్స్ వెల్లడించిన ఈ కొత్త పన్ను రేట్లు అక్టోబర్ 16, 2026 నుండి తక్షణమే అమల్లోకి వచ్చాయి. ప్రభుత్వం వెలువరించిన నూతన నిబంధనల ప్రకారం.. విదేశాలకు డీజిల్ ఎగుమతి చేసే కంపెనీలపై లీటరుకు రూ. 16గా ఉన్న అదనపు ఎక్సైజ్ సుంకాన్ని సగానికి పైగా తగ్గిస్తూ లీటరుకు రూ. 8.5గా నిర్ణయించారు. ఈ నిర్ణయం ద్వారా భారతీయ చమురు కంపెనీలకు విదేశీ విపణిలో డీజిల్ విక్రయాలపై గణనీయమైన ఊరట లభించనుంది. మరోవైపు పెట్రోల్ ఎగుమతులపై గతంలో లీటరుకు రూ. 0.5గా ఉన్న సుంకాన్ని నాలుగు రెట్లు పెంచి లీటరుకు రూ. 2.5 చేశారు. అయితే విమాన ఇంధనం ఎగుమతులపై విధించే పన్నులో మాత్రం కేంద్రం ఎలాంటి మార్పు చేయలేదు. సాధారణంగా అంతర్జాతీయ మార్కెట్లో గత 15 రోజుల సగటు ముడి చమురు ధరలను, రిఫైనరీల శుద్ధి మార్జిన్లను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ప్రతి పక్షం రోజులకు ఒకసారి ఈ విండ్‌ఫాల్ లాభాల పన్నును సమీక్షిస్తుంది. యుద్ధ భయాలు, అంతర్జాతీయ సరఫరా కొరత లేదా ధరలలో ఆకస్మిక పెరుగుదల వల్ల చమురు ఉత్పత్తిదారులు, రిఫైనరీలు ఆర్జించే అసాధారణ (విండ్‌ఫాల్) లాభాలపై ఈ అదనపు పన్ను విధిస్తారు.

వాహనదారులకు బిగ్ షాక్.. పెట్రోల్ బంకుల్లో యూపీఐ బంద్.. ఓన్లీ క్యాష్ అంటున్న యజమానులు.. ఈ పన్ను సవరణల వల్ల సాధారణ ప్రయాణికులకు లేదా దేశీయ వాహనదారులకు ఎలాంటి వ్యత్యాసం ఉండదని ప్రభుత్వం స్పష్టం చేసింది. దేశీయంగా పంపుల వద్ద విక్రయించే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల పై ఉన్న పన్ను నిష్పత్తి యథాతథంగా కొనసాగుతుంది. ఈ నిర్ణయం కేవలం విదేశాలకు ఇంధనాన్ని ఎగుమతి చేసే రిఫైనరీల శుద్ధి మార్జిన్లు, రాబడులను మాత్రమే ప్రభావితం చేస్తుంది. ప్రస్తుతం పశ్చిమ ఆసియాలో భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడం, హార్మూజ్ జలసంధి సమీపంలో నౌకల రాకపోకలపై బెదిరింపులు రావడంతో గ్లోబల్ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు వి106 సమీపంలో, యూఎస్ డబ్ల్యూటీఐ క్రూడ్ వి98 వద్ద వర్తకమవుతున్నాయి. చమురు అవసరాల కోసం దిగుమతులపై అధికంగా ఆధారపడే భారత్‌కు అధిక ముడి చమురు ధరలు దేశీయ ద్రవ్యోల్బణం, దిగుమతి బిల్లు, రూపాయి మారకపు విలువపై ఒత్తిడి తెస్తున్నాయి. ఈ సవరణల ద్వారా ఎగుమతి సుంకాల ఆదాయాన్ని సమతుల్యం చేస్తూనే, దేశీయ అవసరాలకు ఇంధన కొరత ఏర్పడకుండా చూడటమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.

సుప్రీం కోర్టు తీర్పుతో భారీగా పడిపోయిన యెస్ బ్యాంక్ షేర్లు

ఇక కోలుకోవడం కష్టమేనా

యెస్ బ్యాంకు సుప్రీం కోర్టు షాకిచ్చింది. యెస్ బ్యాంక్ చేపట్టిన రూ. 8,415 కోట్ల విలువైన అడిషనల్ టైర్-1 -1) బాండ్ల రద్దును గురువారం కొట్టివేసింది. ఈ పరిణామంతో ప్రైవేట్ రంగ బ్యాంకు అయిన యెస్ బ్యాంక్ షేర్లు 15% పడిపోయాయి. అక్టోబర్ 15న మధ్యాహ్నం 2:45 గంటల సమయానికి యెస్ బ్యాంక్ షేర్లు 15% క్షీణించి ఒక్కొక్కటి రూ. 18.02 వద్ద ట్రేడవుతున్నాయి. యెస్ బ్యాంక్‌లో దాదాపు 25% వాటాను కలిగి ఉన్న జపీడీజ (సుమిటోమో మిట్సుయ్ బ్యాంకింగ్ కార్పొరేషన్), సుప్రీంకోర్టు తీర్పు ద్వారా తలెత్తే ఈ ఆర్థిక బాధ్యతను ముందే ఊహించిందో లేదో ప్రస్తుతం స్పష్టత లేదు. గమనించాల్సిన విషయం ఏమిటంటే గత ఏడాది మే నెలలో జపాన్‌కు చెందిన రెండవ అతిపెద్ద ఆర్థిక సంస్థ జపీడీజ, యెస్ బ్యాంక్‌లో 20% వాటాను కొనుగోలు చేయడానికి అంగీకరించింది. ఆ తర్వాత ఆగస్టులో, ఈ వాటాను 24.99% వరకు పెంచుకోవడానికి భారతీయ రిజర్వ్ బ్యాంక్ అనుమతి ఇచ్చింది. యెస్ బ్యాంక్‌లో జపీడీజ చేసిన మొత్తం పెట్టుబడి దాదాపు రూ. 17,000 కోట్లుగా ఉంది.యెస్ బ్యాంక్ అడ్మినిస్ట్రేటర్ చేపట్టిన -1 బాండ్ల రద్దు చట్టవిరుద్ధమని మరియు ఏకపక్షమని సుప్రీంకోర్టు పేర్కొంది. ఇది భారత ప్రభుత్వం గెజిట్ ద్వారా ప్రకటించిన 'ఫైనల్ రీకన్‌స్ట్రక్షన్ స్కీమ్' కు విరుద్ధమని కోర్టు స్పష్టం చేసింది. ఈ నిర్ణయం నియంత్రణపరమైన అనిశ్చితిని సృష్టిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది పెట్టుబడిదారుల సెంటిమెంట్‌పై ప్రభావం చూపే అవకాశం ఉందిని అంచనా వేస్తున్నారు. పడిపోయిన నిఫ్టీ స్మాల్ క్యాప్ ఇండెక్స్.. ఇంకా పడుతుందా..! ఏటీ-1 బాండ్లకు మెచ్యూరిటీ తేదీ ఉండదు. ఈ రుణ సాధనాలు అధిక రాబడిని అందిస్తాయి. కానీ అధిక నష్టభయాన్ని కూడా కలిగి ఉంటాయి. మార్చి 2020లో బెయిలౌట్‌లో భాగంగా యెస్ బ్యాంక్ రూ. 8,415 కోట్ల విలువైన ఏటీ-1 బాండ్లను రద్దు చేసింది. అటువంటి నిర్ణయం తీసుకునే అధికారం అడ్మినిస్ట్రేటర్‌కు లేదని పేర్కొంటూ బాండ్లను రద్దు చేయాలన్న యెస్ బ్యాంక్ నిర్ణయాన్ని బాంబే హైకోర్టు 2023 జనవరి 20న కొట్టివేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జారీ చేసిన యెస్ బ్యాంక్ తుది పునర్నిర్మాణ పథకం పరిధిలోకి ఏటీ-1 బాండ్ల రద్దు రాదని హైకోర్టు తన తీర్పులో పేర్కొంది. హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ సుప్రీం కోర్టుకు వెళ్లింది యెస్ బ్యాంక్. బాండ్లను రద్దు చేయడాన్ని కొట్టివేస్తూ బాంబే హైకోర్టు 2023లో ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు గురువారం సమర్థించింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.



గుడ్ న్యూస్ చెప్పిన కేంద్రం.. ఏపీలో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు..!



ఏపీ ప్రజలకు గుడ్ న్యూస్ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ లో మరో రెండు కొత్త ఎయిర్ పోర్టులు నిర్మించనున్నారు. ఈ మేరకు కేంద్రం ఆమోదం ముద్ర వేసింది. వీటి నిర్మాణానికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి కూడా అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఈమేరకు టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ (ఏపీఏడీసీ ఎల్) సిద్ధమైనట్లు సమాచారం. ఈ రెండు విమానాశ్రయాల నిర్మాణానికి పౌర విమానయాన శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ సైతం జారీ చేయటంతో.. విమానాశ్రయ నిర్మాణాలకు శంకుస్థాపన చేయనున్నారు. కుప్పం, శ్రీకాకుళంలో విమానాశ్రయాల నిర్మాణానికి సివిల్ ఏవియేషన్ శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీ ఇచ్చింది.అదే విధంగా ఈ రెండు విమానాశ్రయాలకు సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్) ఏర్పాట్లు చేస్తోంది. రక్షణ మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్(డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ), ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల మార్గదర్శకాలకు లోబడి అనుమతులు తీసుకోవాలని స్పష్టం చేసింది. పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నుంచి ఎన్ఓసీ పొందాలని తేల్చి చెప్పింది. విమానాశ్రయాలను నిర్మించే ప్రదేశాలకు 150 కి.మీ. పరిధిలోని సివిలియన్ ఎయిర్‌పోర్టు లపై థర్డ్ పార్టీ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు అందించాలని గుర్తు చేసింది. రైతులకు గుడ్ న్యూస్.. త్వరలో బ్యాంకు ఖాతాల్లో రూ.6 వేలు జమ..! నెట్ జీరో సాధించటానికి వీలుగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలను ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని పేర్కొంది. శ్రీకాకుళం విమానాశ్రయానికి ఈ ఏడాది మే 6న, కుప్పం విమానాశ్రయానికి జూన్ 15న ఏపీఏడీసీఎల్ సైట్ క్లియరెన్స్‌ల కోసం దరఖాస్తు చేశారు. మూడు, నాలుగు నెలల్లోనే అనుమతులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. అదే విధంగా కుప్పం లో 1,788 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 1,300 ఎకరాలు సేకరించింది. కుప్పం విమానాశ్రయాన్ని బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంతో బండ్లింగ్ చేయించాలని అధికారులు భావిస్తున్నారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

15 ఏళ్లకే పతకాలు.. ప్రధాని మోదీ ప్రశంసలకు వైభవ్ సూర్యవంశీ రియాక్షన్ వైరల్!



ఆసియా క్రీడలు 2026లో అద్భుత ప్రదర్శనతో పతకాలు సాధించిన భారత క్రీడాకారులను ప్రధాని నరేంద్ర మోదీ ఘనంగా సన్మానించారు. గురువారం ఢిల్లీలోని మేజర్ ధ్యాన్ చంద్ స్టేడియంలో జరిగిన ఈ అభినందన సభలో ప్రధాని చేసిన కొన్ని వ్యాఖ్యలు, వాటికి ఓ యువ క్రీడాకారుడి స్పందన ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆసియా క్రీడల్లో స్వర్ణం గెలిచిన భారత క్రికెట్ జట్టు సభ్యుడు, 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. ఐచి-నగోయా ఆసియా క్రీడల్లో భారత అథ్లెట్లు చారిత్రాత్మక విజయాలు సాధించారని, ఎన్నో రికార్డులు బద్దలు కొట్టారని కొనియాడారు. ఈ క్రమంలో ఆయన యువ క్రీడాకారుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఈసారి ఆసియా క్రీడల్లో భారత జట్టులో 15 నుంచి 17 ఏళ్ల వయసున్న క్రీడాకారులు ఎందరో ఉన్నారు. ఇంత చిన్న వయసులోనే వారు అద్భుతమైన ప్రదర్శనతో దేశ ప్రతిష్ఠను పెంచారు. దేశ ప్రజల హృదయాలను గెలుచుకున్నారు. విజయం సాధించడానికి వయసు అడ్డంకి కాదని ఇది నిరూపిస్తోంది. క్రీడల్లో చిన్న వయసులో ప్రారంభించడమే అదనపు ప్రయోజనంగా మారుతుంది" అని మోదీ అన్నారు.ప్రధాని ఈ మాటలు చెబుతున్నప్పుడు, ఆయన నేరుగా వైభవ్ పేరు ప్రస్తావించకపోయినా, కెమెరాలన్నీ అక్కడే ఉన్న 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ వైపు తిరిగాయి. ప్రధాని ప్రశంసలకు వైభవ్ ముఖంలో గర్వంతో కూడిన చిరునవ్వు విరిసింది. ఈ దృశ్యం అందరినీ ఆకట్టుకుంది.చిన్న వయసులోనే క్రీడా ప్రతిభను గుర్తించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని మోదీ తెలిపారు. 5 నుంచి 15 ఏళ్ల మధ్య వయసున్న పిల్లల్లో క్రీడా నైపుణ్యాలను గుర్తించి, వారికి శిక్షణ ఇవ్వడంపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నామని చెప్పారు. "ఖేలో ఇండియా, ఎమర్జింగ్ ఖేలో ఇండియా ద్వారా రాబోయే సంవత్సరాల్లో వేలాది మంది కొత్త క్రీడాకారులకు అవకాశాలు లభిస్తాయి" అని ఆయన వివరించారు.అలాగే, మహిళా క్రీడాకారులను ప్రధాని ప్రత్యేకంగా అభినందించారు. భారత్ సాధించిన 85 పతకాలలో 38 పతకాలను మహిళా అథ్లెట్లే గెలుచుకున్నారని, వాటిలో 11 స్వర్ణాలు ఉన్నాయని గుర్తుచేశారు. "ఈ పతకాలు కేవలం సంఖ్యలు కావు, ఇది నవ భారతానికి నిదర్శనం" అంటూ మహిళా శక్తిని కొనియాడారు.

మద్యానికి బానిసై 26 రోజుల చికిత్స.. ఐపీఎల్‌లో అత్యధిక వికెట్ల తీసిన స్టార్ బౌలర్ కష్టాలు!



ఐపీఎల్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా గుర్తింపు తెచ్చుకున్న భారత స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తన వ్యక్తిగత జీవితంలో ఎదుర్కొన్న కష్టాలను బయటపెట్టాడు. విడాకుల తర్వాత మద్యం అలవాటు మితిమీరిందని, మానసికంగా కుంగిపోయానని తెలిపాడు. పరిస్థితి చేయి దాటకముందే మేల్కొని పునరావాస కేంద్రంలో 26 రోజులు గడిపినట్లు వెల్లడించాడు. మాజీ భారత ఓపెనర్ ఆకాశ్ చోప్రాతో పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ తన అనుభవాలను పంచుకున్నాడు.'మొదట్లో చిన్న వయసు.. స్నేహితులతో పార్టీలు చేసుకునేవాడిని. 2011లో తొలిసారి ఐపీఎల్ ఆడాను. జీవితంలో సమతూకం అవసరమని ఏబీ డివిలియర్స్ ఒకసారి చెప్పాడు. వినడానికి సులువుగానే అనిపించినా ఆచరించడం అంత తేలిక కాదు. విడాకుల తర్వాత పరిస్థితులు మితిమీరిపోయాయి. మానసిక స్థితి కూడా బాగాలేదు. ఇలాగే కొనసాగితే నాకు ఎంతో ఇష్టమైన క్రికెట్‌ను కోల్పోతానని అర్థమైంది. అందుకే మద్యానికి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నా" అని చాహల్ చెప్పాడు. ఆ నిర్ణయం తన వ్యక్తిగత జీవితంలో పెద్ద మార్పు తీసుకొచ్చిందని, భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవడం నేర్చుకున్నానని తెలిపాడు.వ్యక్తిగత జీవితంలోని విషయాలు బహిరంగ చర్చకు రావడం తనను బాధించిందని చాహల్ వెల్లడించాడు. దాని ప్రభావం ఆటపైనా పడిందన్నాడు. మానసికంగా పూర్తిస్థాయిలో సిద్ధంగా లేనందున కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చెప్పాడు. ఆ సమయంలో ఆందోళనతో పాటు పానిక్ అటాక్స్ కూడా ఎదురయ్యాయని వివరించాడు. గుండె వేగంగా కొట్టుకోవడం, ముఖం బిగుసుకుపోవడం, మాట్లాడలేకపోవడం వంటి లక్షణాలు కనిపించేవని తెలిపాడు. తన పరిస్థితిని గుర్తించి క్రికెట్‌పై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నానన్నాడు.కుటుంబం, సన్నిహిత మిత్రులు కష్టకాలంలో తనకు అండగా నిలిచారని చాహల్ చెప్పాడు. మద్యానికి దూరమైన తర్వాత శారీరకంగా కూడా మెరుగయ్యానని, జిమ్, ఫీల్డింగ్ సాధనపై శ్రద్ధ పెట్టగలిగానని తెలిపాడు. ఐపీఎల్ 2025లో పంజాబ్ కింగ్స్ తనపై రూ.18 కోట్లు పెట్టి నమ్మకం ఉంచిందని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలనుకున్నానని చెప్పాడు. ఐపీఎల్‌లో 188 మ్యాచ్‌లు ఆడిన చాహల్ 233 వికెట్లతో అగ్రస్థానంలో ఉన్నాడు.

రింకూ సింగ్‌ను ఎందుకు పక్కనపెట్టారు టీమిండియాకు వసీం జాఫర్ కీలక సూచన



వెస్టిండీస్‌తో నాలుగో టీ20లో 248 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమి పాలైంది. ఈ మ్యాచ్‌లో ఐదో నంబర్‌లో రింకూ సింగ్ ఉండి ఉంటే ఫలితం మరోలా ఉండేదని భారత మాజీ క్రికెటర్ వసీం జాఫర్ అభిప్రాయపడ్డాడు. మధ్య ఓవర్లలో రింకూ లాంటి ఫినిషర్ జట్టుకు ఎంతో అవసరమని చెప్పాడు. బ్యాటర్‌గా రింకూ మిగతా ఆటగాళ్ల కంటే ఎంతో ముందున్నాడని వ్యాఖ్యానించాడు.జాఫర్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ.. ఐదు, ఆరు స్థానాల్లో రింకూ అద్భుతంగా ఆడగలడని, పైగా అతడు ఎడమచేతి వాటం బ్యాటర్ అని పేర్కొన్నాడు. కేవలం బౌలింగ్ చేయలేడనే కారణంతో అతడిని జట్టులోకి తీసుకోకపోవడం దురదృష్టకరమన్నాడు. ఐపీఎల్ వంటి ఫ్రాంచైజీ క్రికెట్‌లో రింకూ ఎన్నో మ్యాచ్‌లను ఒంటిచేత్తో గెలిపించాడని గుర్తుచేశాడు.ఈ ఏడాది టీ20ల్లో రింకూ 13 మ్యాచ్‌ల్లో 152 పరుగులు చేశాడు. అయితే ఐదు, ఆరు స్థానాల్లో అతడి గణాంకాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ స్థానాల్లో 22 ఇన్నింగ్స్‌లు ఆడి 518 పరుగులు సాధించాడు. 43.16 సగటుతో పాటు 156కు పైగా స్ట్రైక్‌రేట్ నమోదు చేశాడు. రెండు అర్ధశతకాలు కూడా బాదాడు. జింబాబ్వే పర్యటన తర్వాత అతడికి భారత జట్టులో చోటు దక్కలేదు.నమన్ ధీర్ బౌలింగ్‌పైనా జాఫర్ స్పందించాడు. అతడితో నాలుగు ఓవర్లు వేయించాలని ఆశించడం అత్యాశే అవుతుందని అన్నాడు. ముఖ్యంగా పవర్‌ప్లే తర్వాత వైవిధ్యం లేని ఆఫ్‌స్పిన్నర్లు పరుగులు నియంత్రించడం కష్టమని చెప్పాడు. అయితే టీ20ల్లో కొనసాగాలంటే నమన్ బ్యాటింగ్‌లోనూ రాణించాలని సూచించాడు. గత మూడు ఇన్నింగ్స్‌ల్లో అతడు 14 పరుగులే చేశాడునాలుగో టీ20లో షాయ్ హోప్ 50 బంతుల్లో అజేయంగా 102 పరుగులు చేయడంతో వెస్టిండీస్ 247/3 స్కోరు సాధించింది. భారత్ తరపున సంజూ శాంసన్ 22 బంతుల్లో 56 పరుగులతో మెరిశాడు. తిలక్ వర్మ (43), నితీశ్ కుమార్ రెడ్డి (41) 70 పరుగుల భాగస్వామ్యంతో ఆశలు రేపినా.. వారి వికెట్లు పడటంతో భారత్ వెనుకబడింది. చివరి ఓవర్లో అర్ష్‌దీప్ సింగ్ చేతికి గాయం కావడంతో రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగాడు. దీంతో భారత్ లక్ష్యానికి 25 పరుగుల దూరంలో నిలిచింది.ఈ విజయంతో ఐదు మ్యాచ్‌ల సిరీస్ 2-2తో సమమైంది. సిరీస్ విజేతను తేల్చే చివరి టీ20 అక్టోబర్ 17న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరగనుంది.



పులి నేపథ్యంలో సాగే కథతో?

మెగా హీరో సాయిదుర్గతేజ్ ప్రస్తుతం 'సంబరాల ఏటి గట్టు' సినిమా చేస్తున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా పచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్నది. ఈ సినిమా తర్వాత 'సేవ్ ది టైగర్స్'ఫేం తేజ కాకుమాను దర్శకత్వంలో సాయిదుర్గతేజ్ ఓ సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఏకే ఎంటర్‌టైన్మెంట్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఇటీపలే క్లాప్ కొట్టారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ మొదలు కానున్నది. 'కాంతార'ఫేం సప్తమి గౌడ ఈ సినిమాలో కథానాయికగా ఖరారైంది. ఇదిలావుంటే.. ఈ సినిమా కథాంశం విషయంలో ఓ ఆసక్తికరమైన విషయం వెలుగు చూసింది. అటవీ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో పులి పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంటుందట. అందుకే.. పులికి సంబంధించిన సన్నివేశాలను ప్రీ విజువలైజేషన్ చేశారట. భారీ స్థాయిలో సీజీ వర్క్ అవసరమైన సినిమా ఇదని సమాచారం. ప్రీ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసిన తర్వాతే సెట్స్ పైకి వెళ్లాలని దర్శకుడు తేజ కాకుమాను ఫిక్స్ అయ్యారట. ఈ నెలాఖరునే తొలి షెడ్యూల్ మొదలవుతుందని తెలిసింది. తమన్ ఈ చిత్రానికి సంగీత దర్శకుడు.



మూవీ లవర్స్‌కు గుడ్ న్యూస్..

వైజాగ్‌లో చిరంజీవి నయా ప్లాన్..!

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. విశ్వంభర, ఈగా సినిమాతోపాటు శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్‌లో ఓ సినిమా చేస్తున్నాడు. ఈగా చిరుకు సంబంధించిన ఆసక్తికర వార్త ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. త్వరలోనే చిరంజీవి ఫిల్మ్ ఎగ్జిబిషన్ బిజినెస్‌లోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఏసియన్ సినిమాస్‌తో కలిసి హైదరాబాద్‌కు బెశీతీశ్రీ.ం శాఖతీస్వర్ రాఎతీవవఅ (ప్రపంచ అతిపెద్ద థియేటర్)ను తీసుకురాదోతున్నాడు. అంతేకాదు ఏపీలోని విశాఖపట్నం కొత్త మల్టీ స్క్రీన్ థియేటర్‌ను నిర్మించాలనే ప్లాన్ కూడా చేస్తున్నాడట. గరివిడి లక్ష్మి మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో ఏపీ మంత్రి గంటా శ్రీనివాస్ రావు ఈ వార్తను షేర్ చేశారు. చిరంజీవితో గంటా శ్రీనివాస్ రావుకు మంచి అనుబంధం ఉందని ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఇటీవలే గంటా శ్రీనివాస రావు చిరంజీవిని కలవగా.. వైజాగ్‌లో న్యూ మల్టీప్లెక్స్ థియేటర్ విషయం తరపైకి వచ్చింది. చిరంజీవికి కరీర్ తొలినాళ్ల నుంచి వైజాగ్‌తో చాలా అటాచ్‌మెంట్ ఉందని తెలిసిందే. ఈ నేపథ్యంలో వైజాగ్‌లో మల్టీప్లెక్స్ నిర్మించేందుకు ప్లాన్ చేయడం అక్కడి అభిమానులకు శుభవార్తే అని చెప్పాలి.

ముగ్గురు హీరోయిన్లతో.. సందీప్ కిషన్



హీరో సందీప్ కిషన్ కథానాయకుడిగా నటిస్తున్న కొత్త చిత్రం 'కరికాల' ఘనంగా ప్రారంభమైంది. యుగంధర్ ముని దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహిధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నపీమోజు నిర్మిస్తున్నారు. భారీ ఊహా ప్రపంచం నేపథ్యంలో రెండు భాగాలుగా రూపొందనున్న ఈ సినిమాలో కేథరిన్ థ్రెసా, గాయత్రి భరద్వాజ్, సాక్షి మడోల్కర్ కథానాయికలుగా నటిస్తున్నారు. గురువారం నిర్వహించిన పూజా కార్యక్రమంతో ఈ సినిమా ప్రారంభమైంది. తొలి సన్నివేశానికి నటుడు అది సాయి కుమార్ గౌరవ దర్శకత్వం వహించారు. వచ్చే వారం నుంచి చిత్రీకరణ ప్రారంభించనున్నట్లు నిర్మాతలు వెల్లడించారు.

కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా..

ఈ సందర్భంగా సందీప్ కిషన్ మాట్లాడుతూ.. 'కరికాల' కథను రెండు భాగాలుగా చెప్పినా ఎక్కడా బోర్ అనిపించలేదని తెలిపారు. గత ఆరు, ఏడు నెలలుగా దర్శకుడు యుగంధర్ ముని ప్రీ ప్రొడక్షన్ కోసం ఎంతో కష్టపడుతున్నారని ప్రశంసించారు. ఈ చిత్రం తన కెరీర్‌లోనే ఉత్తమ చిత్రంగా నిలుస్తుందనే ఆలాభావం వ్యక్తం చేశారు. శ్రీచరణ్ పాకాల అద్భుతమైన సంగీతాన్ని అందిస్తున్నారని పేర్కొన్నారు.

తేదీలు ఖరారు

'కరికాల' చిత్రాన్ని రెండు భాగాలుగా ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. మేకర్స్ గతంలో ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తొలి భాగం 2027 జూలై 2న, రెండో భాగం అదే ఏడాది అక్టోబర్ 28న విడుదల కానుంది. సందీప్ కిషన్ కెరీర్‌లో ప్రత్యేకమైన చిత్రంగా నిలుస్తుందని భావిస్తున్న ఈ సినిమాలో ముగ్గురు కథానాయికలు నటిస్తుండటం, నాగలోకం, వానర లోకం వంటి విభిన్న నేపథ్యాలు ఉండటం ఆసక్తిని పెంచుతున్నాయి.

పెళ్లికి ఇంకా టైముంది!



గత కొన్నేళ్లుగా సినిమాల ఎంపికలో సెలెక్టివ్‌గా ఉంటున్నది మలయాళీ సోయగం అనుపమ పరమేశ్వరన్. మహిళా ప్రధాన చిత్రాలతో పాటు ప్రధానస్రవంతి చిత్రాల్లో కథానాయికగా రాణిస్తూ సత్తా చాటుతున్నది. తాజాగా ఈ భామ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'క్రేజీ కల్యాణం'తో ప్రేక్షకుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నది. తరుణ్‌భాస్కర్, అఖిల్ ఉద్దమారి, వీకే నరేష్ ప్రధాన పాత్రల్లో భద్రప్ప గాబుల దర్శకత్వంలో బూసం జగన్‌మోహన్ రెడ్డి నిర్మించిన ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా గురువారం అనుపమ పరమేశ్వరన్ విలేకరులతో సినిమా సంగతుల్ని పంచుకుంది. ఈ సినిమాలో తాను స్వతంత్ర్య భావాలు కలిగిన కీర్తి అనే అమ్మాయి పాత్రలో కనిపిస్తానని, తన నిజ జీవితానికి దగ్గరగా ఉండే పాత్ర ఇదని పేర్కొన్నది. అమె మాట్లాడుతూ 'తెలంగాణ పెళ్లి నేపథ్యంలో అద్యంతం వినోదప్రధానంగా సాగే చిత్రమిది. మా కేరళ వివాహ వేడుకల్లో పూర్తిగా శాకాహారమే వడ్డిస్తారు. కానీ తెలంగాణ పెళ్లిలో నాన్‌వెజ్ పెడతారని ఈ సినిమా ద్వారానే తెలుసుకున్నా. ఈ కథలో పాత్రలన్నీ స్ట్రగుల్ పడుతుంటాయి. కానీ వాళ్ల కష్టాల నుంచే మంచి కామెడీ పుడుతుంది' అని చెప్పింది. పెళ్లెప్పుడు చేసుకుంటారనే ప్రశ్నకు జవాబిస్తూ 'నా పెళ్లి విషయంలో మా పరెంట్స్ నుంచి ఎలాంటి ఒత్తిడిలేదు. ఇష్టమైనప్పుడు చేసుకో అంటున్నారు. నా పెళ్లికి ఇంకా టైముంది అనుకుంటున్నా' అని చెప్పింది. 'క్రేజీ కల్యాణం'లోని కీర్తి పాత్ర ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని, ప్రస్తుతం తమిళ, మలయాళ భాషల్లో పరుస సినిమాలు చేస్తున్నానని, అవన్నీ వేటికవే విభిన్నమైన పాత్రలని అనుపమ పరమేశ్వరన్ చెప్పింది.

M/S ACHUKATLA PUBLICATIONS D.NO. 9/1542, M.R. ROAD, GOOTY RS, ANANTHAPUR, ANDHRA PRADESH - 515402.